సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 1 జనవరి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 71
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ తదియ ఉ.8.16, ఆశ్లేష తె 4.42, వ్యర్థం సా.4.26 నుండి 6.11 వరకు
రాహుకాలం సా.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 వరకు

# 'ప్రజల్లో'వికసిత్ భారత్' స్ఫూర్తి

● 2024లోనూ దానిని కొనసాగిద్దాం ● ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ ● ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతోంది ● నాటునాటుకు ఆస్కార్‌తో దేశమంతా ఫుల్ ఖుషీ' ● శారీరక, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత కోసం ఫిట్ ఇండియా ● మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ

దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది దేశం ఎన్నో ఘనతలు సాధించిందని గుర్తు చేశారు. 2023లో దేశ ప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందన్నారు. దాన్ని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ప్రసారమైన 2023 చివరి మన్ కీ బాత్ లో భాగంగా ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ఆయన గుర్తు చేశారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు ఈ సంవత్సరంలోనే ఆమోదం లభించిందని మోదీ గుర్తుచేశారు. భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. దీనిపై దేశ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ లేఖలు రాస్తున్నారని వెల్లడించారు.


2 లో

## మెగా డీఎస్సీ ప్రకటన హర్షణీయం


3 లో

● ప్రైవేట్ యూనివర్సిటీలలో ఎస్సీ / ఎస్టీ రిజర్వేషన్లు మంచిదే ● బి.సి.లకు కూడా రిజర్వేషన్లు పెట్టాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

## తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

● మరి కొన్ని గంటల్లో నూతన సంవత్సరాది ● 2024లోకి అడుగుపెడుతున్నాం అంటూ సీఎం జగన్ ప్రకటన ● ప్రతి ఇంటా అభివృద్ధి, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్ష

నూతన సంవత్సరం రాబోతున్న వేళ ఏపీ సీఎం జగన్ ప్రజలకు శుభకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం 2024లోకి అడుగుపెడుతున్నాం. రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024లో ప్రతి ఇంటా అభివృాఎద్ధి, ఆనందం వెల్లివిరియాలి.


2 లో

## కాలిఫోర్నియాలో భయపెడుతున్న రాకాసి అలలు


6 లో

● 20-40 అడుగుల ఎత్తు ఎగుస్తున్న సముద్ర కెరటాలు ● వెంచురాలో భయభ్రాంతులకు గురవుతున్న జనం ● కొట్టుకుపోతున్న వాహనాలు ● సముద్రంలోకి వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరికలు

## నేడు నింగిలోకి పీఎస్ఎల్వీ-సి58

● శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు ● శ్రీవారి పాదాల చెంత నమూనాలకు ప్రత్యేక పూజలు

పీఎస్ఎల్‌వీ-సి58 ప్రయోగం నేపథ్యంలో తిరుమల శ్రీవారిని ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు.


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యం

● నూతన సంవత్సర సందర్భంగా సీఎం రేవంత్ ప్రజలకు సందేశం ● నూతన సంవత్సరంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ● పనితీరులో ప్రక్షాళన చేస్తాం ● కొత్త సంవత్సరంలో ప్రజల దైనందిన జీవితాలు మారాలి

తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్బంధాలు, ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం.


3 లో

## అరేబియాలో అలజడి వేళ


7 లో

● యుద్ధనౌకలను మొహరించిన భారత్ ● ఇప్పటికే వాణిజ్య నౌకలపై పెరిగిన దాడులు ● సముద్రంలో నిఘాను మరింత పెంచిన భారత్ సేనలు

## 32 యూట్యూబ్ ఛానెల్స్ పెట్టాల్సింది

● 32 మెడికల్ కాలేజీలు పెట్టి తప్పు చేశామంటారేమో ● తనకు ఇప్పటివరకు వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లలో ఇదే ఉత్తమమైనది ● మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్


3 లో

డిసెంబర్ 3న వెలువడిన తెలంగాణ అంసెబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఎన్నిల తర్వాత తనకు చాలా ఆసక్తికరమైన ఫీడ్‌బ్యాక్, పరిశీలనలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




ఈ ఆరు గ్యారంటీలే హాపీ న్యూయర్ గిఫ్ట్ అంట

## తెలుగు ప్రజలకు బాబు న్యూ ఇయర్ గ్రీటింగ్స్

● మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరాది ఘడియలు ● శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేసిన చంద్రబాబు ● 2024లో శిశు పాలుడిని సాగనంపుదామని పిలుపు ● కొత్త సంకల్పంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామంటూ ప్రకటన

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆశలతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు తావులేని రాష్ట్రం కావాలి అంటూ ఆకాంక్షిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.


2 లో

## గతం అందించిన అనుభవాలతో కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి

● ప్రజలకు జనసేనాని నూతన సంవత్సర శుభాకాంక్షలు ● 2024లో ఏపీ ప్రజలు తీసుకునే నిర్ణయం మేలు మలుపు కావాలని ఆకాంక్ష ● ప్రజా నిర్ణయం కచ్చితంగా ప్రభావం చూపిస్తుందని వెల్లడి

నూతన సంవత్సరాది సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆకాంక్షలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గతం అందించిన అనుభవాలతో కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి.


2 లో



# 2023 అభివృద్ధి నామ సంవత్సరంగా మిగిలిపోతుంది

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : 2023 ఏడాది సెంట్రల్ నియోజక వర్గ చరిత్రలో అభివృద్ధి నామ సంవత్సరంగా మిగిలిపోతుందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. నియోజక వర్గంలో రూ. 2.60 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నాలుగున్నరేళ్ల కాలంలోనే సెంట్రల్ ముఖచిత్రంలో ఎంతో మార్పు వచ్చిందని మల్లాది విష్ణు తెలిపారు. నిత్యం అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఈ ప్రాంతమంతా కళకళలాడిందని చెప్పారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణంలో కనీవినీ ఎరుగని అభివృద్ధిని సాధించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా న్యూ రాజ రాజేశ్వరి పేటలో రూ. 99.65 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లతో పాటు రూ. 70 లక్షలతో నందమూరి నగర్, రూ. 34.07 లక్షలతో ఎలక్ట్రిసిటీ కాలనీ, రూ.19.97 లక్షలతో విశాలాంధ్ర కాలనీలో నిర్మించిన నూతన రహదారులను నేడు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. అలాగే వశిష్ఠ కాలనీలో రూ. 36.45 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు తోటవారి వీధిలో రూ. 17 లక్షలతో త్రాగునీటి పైపు లైన్ల వ్యవస్థను మెరుగు పరచేందుకు భూమిపూజ నిర్వహించుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా మల్లాది విష్ణు వెల్లడించారు.

# ‘ప్రజల్లో’వికసిత్ భారత్’ స్ఫూర్తి

**● 2024లోనూ దానిని కొనసాగిద్దాం ● ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ ● ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతోంది ● నాటునాటుకు ఆస్కార్‌తో దేశమంతా ఫుల్ ఖుషీ’ ● శారీరక, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత కోసం ఫిట్ ఇండియా ● మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ**



డిల్లీ: దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది దేశం ఎన్నో ఘనతలు సాధించిందని గుర్తు చేశారు. 2023లో దేశ ప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందన్నారు. దాన్ని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ప్రసారమైన 2023 చివరి మన్ కీ బాత్ లో భాగంగా ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ఆయన గుర్తు చేశారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు ఈ సంవత్సరంలోనే ఆమోదం లభించిందని మోదీ గుర్తుచేశారు. భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. దీనిపై దేశ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ లేఖలు రాస్తున్నారని వెల్లడించారు. ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం భారత్‌లోని ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో నిండి ఉందని తెలిపారు. దేశ ప్రజల్లో వికాస, స్వయం సమృద్ధి భారత్ స్ఫూర్తి రగిలిందని చెప్పారు. 2024లోనూ దాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ ఏడాది నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు దక్కడంతో దేశం మొత్తం ఉర్రూతలూగిందని మోదీ తెలిపారు. ఎలిఫెంట్ విస్పరర్స్‌కు సైతం ప్రతిష్ఠాత్మక అవార్డు రావటంతో భారతీయుల ప్రతిభ వెలుగుచూసిందని వ్యాఖ్యానించారు. 2023లో భారతీయుల సృజనాత్మకతను యావత్ ప్రపంచం వీక్షించిందని తెలిపారు. ఈ ఏడాదిలో మన క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చూపారని మోదీ కొనియాడారు. ఆసియా క్రీడల్లో 107, పారా గేమ్స్‌లో 111 పతకాలతో సత్తాచాటారని గుర్తు చేశారు. వన్డే ప్రపంచ కప్‌లో భారత క్రికెట్ జట్టు అందరి మనసులు గెలుచుకుందని ప్రశంసించారు.

చంద్రయాన్-3 విజయవంతంపై చాలా మంది తనకు సందేశాలు పంపుతున్నారని మోదీ తెలిపారు. శాస్త్రవేత్తల కృషితో ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగం విజయవంతమైందని.. ఇది అందరికీ గర్వకారణమని చెప్పారు. ఈ సందర్భంగా శారీరక, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను ప్రధాని నొక్కి చెప్పారు. ఆ దిశగా చేపట్టిన ఫిట్ ఇండియాలో భాగంగా తీసుకున్న పలు చర్యలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్, భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, నటుడు అక్షయ్ కుమార్ తమ ఫిట్‌నెస్ రహస్యాలను పంచుకున్నారు.

అయోధ్యలో రామ మందిరంపై దేశం మొత్తం ఉత్సుకతతో ఉందని ప్రధాని అన్నారు. ప్రజలు రకరకాలుగా తమ భావాలను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత కొన్ని రోజులుగా శ్రీరాముడు, అయోధ్యపై కొత్త పాటలు, భజనలు, కవితలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వాటిలో కొన్నింటిని తాను సోషల్ మీడియాలో పంచుకున్నానని వెల్లడించారు. ఈ చరిత్రాత్మక ఘట్టంలో కళాప్రపంచం తనదైన శైలిలో భాగస్వామ్యం అవుతోందని అభిప్రాయపడ్డారు. అలాంటి సృజనాత్మకను సోషల్ మీడియాలో శ్రీరామభజన్‌తో పంచుకోవాలని కోరారు.

# నేడు నింగిలోకి దూసుకెళ్లనున్న పీఎస్ఎల్వీ-సి58

**● శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు ● శ్రీవారి పాదాల చెంత నమూనాలకు ప్రత్యేక పూజలు**



తిరుమల... పీఎస్ఎల్వీ-సి58 ప్రయోగం నేపథ్యంలో తిరుమల శ్రీవారిని ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. పీఎస్ఎల్వీ-సి58, ఎక్స్‌పోశాట్ నమూనా చిత్రాలను శ్రీవారి పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2024 నూతన సంవత్సరం మొదటి రోజే పీఎస్ఎల్వీ-సి58 ప్రయోగం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. పీఎస్ఎల్వీ వాహకనౌక మనదేశానికి చెందిన ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్రహం(ఎక్స్‌పోశాట్)ను అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ (శ్రీహరికోట)లో శనివారం రాకెట్ సన్నద్ధత (ఎంఆర్ఆర్), లాంచ్ ఆథరైజేషన్ సమావేశాలు జరిగాయి. ఇందులో రాకెట్ అనుసంధానం, ఉపగ్రహ అమరిక, పరీక్షలు తదితరాలపై సుదీర్ఘంగా చర్చించారు. కౌంట్‌డౌన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 8.10 గంటలకు ప్రారంభమై 25 గంటలపాటు కొనసాగి సోమవారం ఉదయం 9.10 గంటలకు పీఎస్ఎల్వీ-సి58 వాహకనౌక షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇది ఎక్స్‌పోశాట్‌ను కక్ష్యలోకి వదిలిపెట్టిన తర్వాత పీఎస్4 10 ఇతర పేలోడ్‌లను హోస్ట్ చేయ నుంది. ఎక్స్‌పోశాట్ భారతదేశం అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది కానుంది. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి సారించిన మునుపటి మిషన్ల మాదిరిగా కాకుండా, ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తూ, ఎక్స్-రే మూలాలను అన్వేషించడం ఎక్స్‌పోశాట్ లక్ష్యం. ఉపగ్రహ జీవితకాలం అయిదేళ్లు. పీఎస్ఎల్వీ చివరి దశ మరో పది పరికరాలను అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. దీనికి పీఎస్ఎల్వీ ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్(పీవోఈఎం) అని నామకరణం చేశారు. ఎక్స్‌పోశాట్ ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోభివృద్ధికి బాటలు వేయనుంది. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి పెట్టింది. ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తూ, ఎక్స్-రే మూలాలను అన్వేషించడం ఎక్స్‌పోశాట్ ఉద్దేశం. ఈ ఉపగ్రహ జీవితకాలం ఐదేళ్లు. పీఎస్ఎల్వీచివరి దశ మరో పది పరికరాలను అంతరిక్షానికి మోసుకెళ్లనుంది.

## నవశకం వైపు నడుద్దాం

నూతన సంవత్సర ఆగమన వేళ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. నవ వసంతంపై జన సంతకం చేద్దాం. నవశకం వైపు నడుద్దాం. 2023కి వీడ్కోలు గతం కాదు, గుణపాఠం. 2024కి స్వాగతం, ఆశయసాధనకి అవకాశం. కొత్త ఏడాది అందరి జీవితాల్లో ఆయురారోగ్య ఆనందాలు నింపాలని ఆకాంక్షిస్తున్నాను. నూతన సంవత్సర శుభాకాంక్షలతో మీ నారా లోకేశ్ అంటూ టీడీపీ యువనేత సందేశం అందించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ కూడా ఓ ప్రకటన చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలుగు ప్రజలందరికి నూతన ఏడాది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నాను. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి... నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదాం.

## తెలుగు ప్రజలకు బాబు

# న్యూ ఇయర్ గ్రీటింగ్స్

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. కొత్త ఆశలతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్స రానికి స్వాగతం పలుకుదామని చంద్రబాబు పిలువునిచ్చారు. నూతన సంవత్సరంలో హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు తావులేని రాష్ట్రం కావాలి అంటూ ఆకాంక్షిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. శతాధిక తప్పిదాల శిశుపాలుడిని 2024లో ఓటు అనే సుదర్శన చక్రం ప్రయోగించి సాగనంపుదాం అని పిలువునిచ్చారు. తెలుగు ప్రజలకు వందనం!అభివందనం : కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం ఆనవాయతీ. గతించిన కాలం దుర్భరంగా ఉన్నప్పుడు ఆ చేదు జ్ఞాపకాలు త్వరగా మరచిపోవాలని, అలాంటి రోజులు మళ్లీ వెంటాడకుండా జాగ్రత్త పడాలని, మంచి రోజుల కోసం మంచి నిర్ణయాలు తీసుకో వాలని నూతన సంవత్సర ఆరంభంలో సంకల్పి స్తాం. నాలుగున్నరేళ్ళ నరకానికి పరాకాష్ఠను 2023లో ప్రత్యక్షంగా అనుభవించాం... భరించాం! ఒక్క అవకాశం అని ప్రాధేయపడితే నమ్మి, అర్హత లేని వారిని అందలమెక్కిస్తే జరిగిన నష్టాన్ని మనమందరం కళ్లారా చూశాం. అందుకే ఒక కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. నూతన సంవత్సరంలో హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు, అమానుషానికి తావులేని ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేద్దామని ప్రతిన పూనుదాం. శతాధిక తప్పిదాల శిశుపాలుడిని 2024లో ఓటు అనే సుదర్శన చక్రం ప్రయోగించి సాగనంపేందుకు తెలుగు సోదర, సోదరీ మణులు సిద్ధం కండి. ప్రతి తెలుగువాడిని నిపుణతగల విశ్వమానవుడిగా తీర్చిదిద్దే బృహత్కార్యానికి నాంది పలుకుదాం. విశ్వ వినువీధుల్లో తెలుగుజాతి జయపతాక రెపరెపలాడిద్దాం. భరతజాతి సమృద్ధికి మనవంతు చేయూతనిద్దాం. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై సాగే సుపరిపాలన కోసం, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం మనం సమగ్ర పథక రచన చేస్తున్న సంగతి మీ అందరికీ తెలుసు. ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీలతో తొలివిడత మ్యానిఫెస్టో విడుదల చేశాము. మలివిడతగా 'తెలుగుదేశం, జనసేన' కలిసి రాష్ట్ర దశ, దిశ మార్చివేసే సమగ్ర మ్యానిఫెస్టోను త్వరలోనే ప్రకటించబోతున్నాం.

## వైసీపీ నుంచి వారు

# హ్యాపీగా వెళ్లిపోతున్నారు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : టికెట్స్ లేవంటే వైసీపీలో మంత్రులు, ఎమ్మెల్యేలు హ్యాపీగా వెళ్లిపోతున్నారని తెలుగుదేశం సీనియర్ నేత బుద్దా వెంకన్న అన్నారు. ఆదివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ బి.ఫామ్ ఎవరికి ఇచ్చినా ఓడిపోతారని, టీడీపీ, జనసేన బి ఫామ్ వచ్చిన వాళ్ళు ఎమ్మెల్యేలు అవుతారని జోస్యం చెప్పారు. ఎలాగూ ఓడిపోతారు కాబట్టి సీఎం జగన్ నిర్ణయాన్ని వాళ్ళ కార్యకర్తలు అంగీకరిస్తున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో 2024లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందన్నారు. 2023 జగన్మోహన్ రెడ్డి విధ్వంస నామ సంవత్సరంగా నామకరణం చేశామని, 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం అంటే కొత్త రాష్ట్రం ఏర్పడినట్టేనని బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. 1932లో జనవరి 4న గాంధీ అరెస్ట్ ఎలా గుర్తుందో. అలాగే 2023 సెప్టెంబర్ 9 చంద్రబాబు అరెస్ట్ రాష్ట్రంలో ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని, ఉత్తరాంధ్రలో ఒక వెలుగు వెలిగిన బొత్స సత్యనారాయణ ఈ రోజు జగన్ ముందు ఎలా ఉన్నారో చూస్తే బలహీన వర్గాల పరిస్థితి ఎలా వుందో అర్థం అవుతుందన్నారు. మంత్రి బొత్సతో మైకులు లేకుండా మాట్లాడితే ఆయన మొత్తం చెవుతారని బుద్దా వెంకన్న అన్నారు. నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక నియోజకవర్గంలో పని చేయని వాళ్ళు మరో నియోజకవర్గంలో పని చేస్తారని అనుకోవడం అవివేకమని అన్నారు. అంబేద్కర్ రాజ్యం ఏర్పాటు అవుతుందని, జగన్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నాశనం చేశారని విమర్శించారు. సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి కాల్ వస్తే ఎమ్మెల్యేలు ఆనందపడుతున్నారని, టికెట్ ఇస్తే ఒక దండం. ఇవ్వకపోతే పది దండాలు అంటున్నారన్నారని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు జగన్ తీరని ద్రోహం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గెలుపుపై నమ్మకముంటే వారినే మళ్లీ బరిలో నిలపాలి



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : పాదయాత్ర, ఎన్నికల సమయంలో 750కి పైగా హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. మరో నేత తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడారు. పాలనా వైఫల్యాలను ఎమ్మెల్యేలపై జగన్ రుద్దుతున్నారని ధూళిపాళ్ల మండిపడ్డారు. ఆయనకు గెలుపుపై నమ్మకముంటే గతంలో 151 నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలను తిరిగి అక్కడి నుంచే బరిలో నిలపాలని సవాల్ విసిరారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను మోసం చేస్తూ రాజకీయంగా వారిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. మద్యనిషేధం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ దాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు.

# బిట్రా రామమోహన్ రావు సేవలు ఆదర్శనీయం



విజయవాడ , సూర్య ప్రధాన ప్రతినిధి : రైల్వే ఉద్యోగిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసి పదవీ విరమణ చేసిన బిట్రా రామమోహన్ రావు సేవలు అందరికీ ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ మెకానికల్ ఇంజనీర్ కార్యాలయంలో బిట్రా రామమోహన్ రావు (ఆఫీస్ సూపరింటెండెంట్) పదవీ విరమణ మహోత్సవాన్ని ఆదివారం ఒక హోటల్ లో నిర్వహించారు. బిట్రా రామమోహన్ రావుకు పదవీ విరమణ కార్యక్రమాన్ని తోటి ఉద్యోగస్తులు హాజరై ఘనంగా ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ రవి కిరణ్ మద్దాలి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ బిట్రా రామమోహన్ రావు అంకిత బావ సేవలు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఉన్న పరిస్థితిని ఏమాత్రం దృష్టిలో ఉంచుకోకుండా లోపాన్ని అధిగమించి కార్య సాధనతో ముందుకెళ్లేవారని కొనియా డారు. కేవలం ఉద్యోగం సంపాదించడమే కాకుండా నిబంధనలతో పనిచేసి సర్వీస్ మొత్తం పూర్తిచేసి అందరి అభిమానాలు, కుటుంబ ప్రేమ ఆదరణ పొందారన్నారు.

సుదీర్ఘ కాలం పాటు రైల్వే సంస్థకు సేవలందించి ఆనందంగా పదవీ విరమణ చేస్తున్న బిట్రా రామమోహన్ రావును అభినందించారు. తన శేష జీవితం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డివిజన్ కు చెందిన అధికారులు చక్రధర్, ఉదయ్ భాస్కర్, సరస్వతి, సిబ్బంది తదితరులు పాల్గొని, ఆయనను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు.

## సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : సోమవారం నూతన సంవత్సరం 2024లోకి అడుగుపెడుతున్నాం. ఈ నేపథ్యంలో తెలుగు వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సీఎం జగన్ కోరుకున్నారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలి. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి.. రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ 2024లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని కోరుకుంటున్నా నని అన్నారు.సీఎం వైఎస్ జగన్ కాకినాడ పర్యటన

## పౌరోహిత్యం బ్రాహ్మణ

# కులవృత్తిగా గుర్తింపునకు కృషి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తింపునకు తమ పరంగా కృషి చేస్తామని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య నేతలు ఒక ప్రకటనల విడుదల చేశారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన జీవీఎల్‌ను విశాఖలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ విశ్రాంత డెరెక్టర్ యామిజాల, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ సలహాదారు చెరువు రామకోటయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, ప్రతినిధులు తెన్నేటి సునీల్ శర్మ, మేడవరపు లక్ష్మణరావు, శివగణేష్, రాజేష్, సాయి, కె సుబ్రహ్మణ్య శర్మ కలసి వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. నవరత్నాలకు పురోహితులు పనికిరారా ?, వేదం నేర్చుకునే విద్యార్థుల వేదవ్యాస్ పథకం ఎందుకు ఆపేశారు? వేదం విద్య కాదా? వీరు అమ్మఒడికి అనర్హులా? అని తెలిపామన్నారు.

## మా పార్టీకి పదేళ్ల అరణ్యవాసం ముగిసింది



వేంపల్లె, సూర్య బ్యూరో ప్రతినిధి : 2024 ఏడాది కాంగ్రెస్‌దేనని ఆ పార్టీ సీనియర్ నేత తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీకి పదేళ్ల అరణ్యవాసం ముగిసిందని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ జిల్లా వేంపల్లెలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. 2024లో కేంద్రం, ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. మోడీ ప్రభుత్వం దేశాన్ని అమ్మకానికి పెట్టి అప్పుల భారత్ చేసింది. ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టి ఏపీకి తీరని ద్రోహం చేసింది. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసింది. ప్రజల చూపు ఇప్పుడు కాంగ్రెస్ వైపు మళ్లింది. వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని తులసిరెడ్డి జోస్యం చెప్పారు.

## 11ఏళ్ల పాపకు నోటీసులిస్తామని బెదిరిస్తారా?



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాసమస్యలపై స్పందిస్తున్న దళిత ఉద్యమ నేత కొలికిపూడి శ్రీనివాసరావు పట్ల జగన్‌రెడ్డి వేధింపులు దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని కొలికిపూడి నివాసానికి వెళ్లిన సీఐడీ అధికారులు ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 11ఏళ్ల పాపకు నోటీసులు ఇస్తామని బెదిరించడం అమానవీయమని ధ్వజమెత్తారు. నియంతలు పాలిస్తున్న దేశాల్లో కూడా ఇంతటి క్రూరత్వం లేదని దుయ్యబట్టారు. కొలికిపూడి నివాసానికి విజిటర్స్‌గా వచ్చిన సీఐడీ అధికారులు బీభత్సం సృష్టించారని విమర్శించారు. కొలికిపూడి శ్రీనివాసరావు చేసిన తప్పు ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే వారిని చూసి జగన్‌రెడ్డి తట్టుకలేకపోతున్నారని మండిపడ్డారు. వందరోజుల్లో జగన్‌రెడ్డిని ప్రజలు తరిమేయడం ఖాయమని హెచ్చరించారు.

## షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి

# వస్తే తప్పకుండా స్వాగతిస్తాం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే తప్పకుండా స్వాగతిస్తామని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమాలోచన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆమెతో కలిసి పని చేసేందుకు మాకు అభ్యంతరం లేదు. అయితే అధిష్టానం ఆదేశాల మేరకు షర్మిల రాక ఆధారపడి ఉంటుంది. వచ్చే ఎన్నికల నేపథ్యంలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. రాష్ట్రంలో జగన్ నిరంకుశ పాలనతో ప్రజలు విసిగిపోయారు.భయపెట్టి, బెదిరించే ధోరణలో జగన్ తీరు ఉంది బీజేపీ అంటే చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ అనేది వాస్తవం. మోదీ నియంతృత్వ పాలనను, ఏపీకీ అన్యాయం చేసినా వారు ఎందుకు మాట్లాడటం లేదని గిడుగు రుద్రరాజు ప్రశ్నించారు.

## గతం అందించిన అనుభవాలతో

# కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి

నూతన సంవత్సరాది సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆకాంక్షలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గతం అందించిన అనుభవాలతో కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి. 2024 సంవత్సరంలో ఏపీ ప్రజలు తీసుకునే నిర్ణయం రాష్ట్ర పురోగతికి మేలు మలుపు కావాలి. ప్రజా నిర్ణయం కచ్చితంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతలపై ప్రభావం చూపిస్తుంది. 2024 సంవత్సరంలో అందరిలో కొత్త ఉత్సాహాన్ని, సుఖ సంతోషాలను అందించాలని కోరుతున్నాను అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# గవర్నర్ వల్లే ఆ కులానికి అన్యాయం జరిగింది



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి : ఎరుకల సామాజిక వర్గానికి గవర్నర్ అన్యాయం చేశారని మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఉన్న చందన చెరువు కట్టపై ఏకలవ్యుని విగ్రహాన్ని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేష్, మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఎరుకల సంఘం నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ ఎరుకల సామాజిక వర్గం నుంచి సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎంపిక చేసి గవర్నర్కు పంపిస్తే ఆమె తిరస్కరించారని పేర్కొన్నారు.

ఎరుకల సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి రాకుండా అడ్డుకాలు వేసింది గవర్నర్ తమిళిసై అని పేర్కొన్నారు. ఆమె కారణంగానే ఆ కులానికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాంచరమ్మ జాతరకు కేసీఆర్ పది లక్షలు ఇచ్చే వారన్నారు. జాతర్లకు బోనాలకు, అన్ని పండుగలకు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు.

అన్ని కుల సంఘాల వారికి కేసీఆర్ సముచిత స్థానం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, పోరెడ్డి పద్మ, కామేష్ రెడ్డి, ఎరుకల సంఘం నాయకుడు నాగయ్య, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర సందర్భంగా
# సీఎం రేవంత్ ప్రజలకు సందేశం

● నూతన సంవత్సరంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ● ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యం ● పనితీరులో ప్రక్షాళన చేస్తాం
● కొత్త సంవత్సరంలో ప్రజల దైనందిన జీవితాలు మారాలి ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్బంధాలు, ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం. కొత్త ఏడాదిలో మిగతా గ్యారెంటీల అమలుకు సిద్ధంగా ఉన్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలి. అభివృద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. యువత భవిత మాకు ప్రాధాన్యం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించి... వారి భవిష్యత్ కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నాం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సమూల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతుల విషయంలో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం. ఈ నూతన సంవత్సరం రైతు - మహిళ - యువత నామ సంవత్సరంగా సంకల్పం తీసుకున్నాం. గత పాలనలో స్తంభించినపోయిన పాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు సంకల్పించాం. ప్రజా పాలనకు అనుగుణంగా వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణ జరుగుతోంది. ప్రజల గోడు వినేందుకు ప్రజా భవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కార్యనిర్వాహక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరివృష్ఠం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ఆర్థిక, విద్యుత్ రంగాలలో వాస్తవ పరిస్థితులను శ్వేతపత్రాల ద్వారా మీ ముందు ఉంచాం. తర్వలో సాగునీటి రంగంలో జరిగిన అవినీతి పై కూడా శ్వేతపత్రంతో వాస్తవాలు వెల్లడిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని, దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల సంపదను తిరిగి రాబడతామని మాట ఇచ్చాం. ఆ దిశగా చర్యలు మొదలు పెట్టాం. ఫించన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం లక్షల మంది అర్హులు పదేళ్లుగా ఎదురు చూశారు. అతి త్వరలో వారి ఆశలు ఫలిస్తాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి. అధికారం కోల్పోయిన దుగ్ధ, ఈర్ష్యతో కొందరు అధములు చేసే తప్పుడు ప్రచారాలు, అసత్య ప్రకటనలతో గందరగోళపడవద్దు.

ఇది గత పాలన కాదు... జన పాలన. ప్రతి పౌరుడు ఈ ప్రభుత్వాన్ని చేరుకునేందుకు 24 గంటలు ద్వారాలు తెరిచే ఉంటాయి. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్నాం. ఆ కేసుల నుండి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఆటో కార్మికులు, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చాం. జర్నలిస్టుల సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. త్వరలో వాళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కవి దాశరథి కలం నుండి జాలువారిన విధంగా నా తెలంగాణ కోటి రతనాల వీణగా... కోట్లాది ప్రజల సంక్షేమ వాణిగా... అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలవాలని ఆకాంక్షిస్తూ... ఈ నూతన సంవత్సరంలో ప్రతి పౌరుడి ఆకాంక్షలు నెరవేరాలని, తెలంగాణలోని ప్రతి గడపన సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని మనసారా ఆకాంక్షిస్తూ... అందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రజలకు అందించిన సందేశంలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్, గవర్నర్ తమిళిసై
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతీ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మంత్రి కోమటి రెడ్డి**



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః రాష్ట్ర ప్రజలకు రోడ్లు భవనాలశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.. తనను కలవడానికి వచ్చిన ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించి వారికి ఎక్కడలేని ఆనందాల్ని అందించారు. మంత్రి స్పందనపట్ల ఆర్జీదారులు, సాధారణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి.. నన్ను కలవడానికి వచ్చే నాయకులందరికి ఒకటే విన్నపం ఈ బోకేలకు, శాలువాలకు పెట్టే ఖర్చును సీఎం రీలీఫ్ ఫండ్ కు ఇస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుంది. మీరు మమ్మల్ని కలవడమే మాకు పెద్ద సంతోషం.. కాంగ్రెస్ పాలనలో ప్రజలు లీడర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. ప్రజాపాలన ద్వారా ఇతర కార్యక్రమాల ద్వారా మేమే మీ ఇంటి ముందుకు వచ్చి మీ సమస్యల్ని తెలుసుకొని పరిష్కారిస్తాం.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరిట దోచుకొని ప్రభుత్వ ఖజనాను ఖాళీ చేసింది. మనమందరం డబ్బులు వృధా చేయకుండా సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇస్తే అది నిరుపేదల ఆరోగ్య రక్షణకు ఉపయోగపడుతుందని ఆయన కార్యకర్తలకు సూచించారు.

# యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి ఉండాల్సింది

● 32 మెడికల్ కాలేజీలు పెట్టి తప్పు చేశామంటారేమో
● ఎన్నిల తర్వాత చాలా ఆసక్తికరమైన ఫీడ్‌బ్యాక్, పరిశీలనలు వచ్చాయి
● తనకు ఇప్పటివరకు వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లలో ఇదే ఉత్తమమైనది
● మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః డిసెంబర్ 3న వెలువడిన తెలంగాణ అంసెబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఎన్నిల తర్వాత తనకు చాలా ఆసక్తికరమైన ఫీడ్‌బ్యాక్, పరిశీలనలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే తనకు ఇప్పటివరకు వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లలో ఇదే ఉత్తమమైనదని పేర్కొన్నారు.

తెలంగాణలో కేసీఆర్ 32 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడానికి బదులు, 32 యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి ఉంటే తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టేవాళ్లమని కేటీఆర్ అన్నారు. ఈ పరిశీలన కొంతవరకు ఏకీభవించేదిగా అనిపిస్తోందని పేర్కొన్నారు.

ఎన్నికల ఫలితాల తర్వాత నాకు ఆసక్తికరమైన ఫీడ్ బ్యాక్ వచ్చింది. ఇప్పటివరకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌లలో ఇదే ఉత్తమమైనది. కేసీఆర్ గారు 32 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పెట్టే బదులు, 32 యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి ఉంటే తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టేవాళ్లం. ఈ పరిశీలన కొంతవరకు ఏకీభవించేదిగా అనిపిస్తోంది. అని కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా డిసెంబర్ వెలుడిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. దీంతో దాదావు 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనకు ముగింపుపడింది. ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో వరుసగా మూడో సారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావించిన కేసీఆర్ ఆశ నెరవేరలేదు.

ఈ ఎన్నికల్లో మిత్రపక్షం సీపీఐతో కలిసి కాంగ్రెస్ పార్టీ 65 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 88 స్థానాల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ ఈ సారి 39 స్థానాలకే పరిమితమైంది. బీజేపీ 8 స్థానాల్లో గెలవగా.. ఎంఐఎం 7 స్థానాల్లో గెలిచింది.

## మా పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం: మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః తెలంగాణలో ప్రజా పాలన మొదలయ్యిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందర్, రెడ్డి మల్ల ప్రియా, కిరణ్ కుమార్, డాక్టర్ సాయి చేతన్, అరుణ్ తదితరులు మంత్రి తుమ్మలను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. దొరల పాలన నుంచి ప్రజా పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# మెగా డీఎస్సీ ప్రకటన హర్షణీయం

● ప్రైవేట్ యూనివర్సిటీలలో ఎస్సీ / ఎస్టీ రిజర్వేషన్లు మంచిదే ● బి.సి.లకు కూడా రిజర్వేషన్లు పెట్టాలి
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ వేసి పెద్ద యెత్తున టీచర్ పోస్టులు వేస్తామని ప్రకటించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్ కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయంలో మెగా డీఎస్సీ 25 వేల టీచర్ పోస్టులు వెయ్యాలని 650 సార్లు ధర్నాలు, సభలు సమావేశాలు జరిపాం. 10 వేల మందితో రెండుసార్లు ర్యాలీలు జరిపితే కేసిఆర్ 70 మంది నాన్బెలబుల్ కేసులు పెట్టారు. చివరకు నామమాత్రం గా 5500 పోస్టులు వేసి చేతులు దులువుకున్నారని విమర్శించారు. ఆదివారం విద్యానగర్ నగర్ బి.సి భవన్ లో జరిగిన ఈ సమావేశానికి గుజ్జ సత్యం అధ్యక్షత వహించగా సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులు అడగకుండానే ఉద్యమాలు చేయకుండానే మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించ దగ్గ విషయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ పోస్టులు సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో విద్యా శాఖ ద్వారా 5 వేల టీచర్ పోస్టులు భర్తీ అని గత ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించారు. ఇది చాలా అన్యాయం. ప్రభుత్వ పాఠశాలలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కమిటీ రిపోర్టులో పేర్కొంది. అలాగే తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలలో 18వేల టీచర్ పోస్టులు ఖాళీగా యున్నట్లు పార్లమెంటు సాక్షిగా ప్రకటించాడు. మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ 13 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. 25 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. 16 వేల విద్యా వాలంటీలను రెండు సంవత్సరాల క్రితం నియమించారు అని అన్నాడు. ఇప్పుడు కూడా 16 వేల స్పెషల్ టీచర్లు నియమించడానికి ఆర్థిక శాఖ ఆమోదించి, పోస్టులు ఖాళీగా లేకపోతే ఈ స్పెషల్ టీచర్లు ఎందుకు? అని అన్నారు. అలాగే 10 వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తి ఇంకో 10వేల పోస్టులు వస్తాయన్నారు.. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 16 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మథ్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేదు. విద్యార్థులుకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడి పోతున్నారు.

దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో ఇంటర్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారని అన్నారు. టీచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నామనే బడ్జెటు ఖర్చు అవుతుందని కోణంలో చూడరాదని ఆర్. కృష్ణయ్య అన్నారు.

ఈ టీచర్ల ద్వారా భావి భారత పౌరులైన బాలలను తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉపయోగపడి గొప్ప వారికి తయారు చేస్తామన్నామనే కోణంలో చూడాలి. పూర్తి స్థాయి టీచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే విద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారు. విద్యార్థులను తీర్చి దిద్దితే, వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, తెలివి తేటలకు సాన పెడితే గొప్ప ఇంజినీర్లు. డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, సంఘ సంస్కర్తలుగా విలువ గల రాజకీయ నాయకులుగా తయరవుతారన్నారు. అప్పుడు దేశం వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కించాలని, గత 5 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు? ఎంత మంది ప్రమోషన్లు పొందారు. ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కించి భర్తీ చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



ప్రైవేట్ యూనివర్సిటీలలో ఎస్సీ/ఎస్టీ/బీసీ రిజర్వేషన్లు పట్ల హర్షం : గుజ్జ సత్యం

ప్రైవేట్ యూనివర్సిటీలలో ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లు పెట్టి యూనివర్సిటీ క్రమబద్ధీకరణ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల బీసీ నేత గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలు స్థాపించినప్పుడు ఎస్సీ/ఎస్టీ/బీసీ రిజర్వేషన్లు పెట్టాలని, అసెంబ్లీ లోపల బయట చాలా పోరాటం దేశం కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రిజర్వేషన్లు పెట్టలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రకటనలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకటించలేదు బీసీల విషయం ప్రస్తావించలేదు బీసీలకు కూడా రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, అంజి, అనంతయ్య, రాజేందర్, సురేశ్, ఉదయ్, జయంతి, లింగయ్య యాదవ్, నిఖిల్, ఈలేశయ్య, ప్రియా, దుర్గా రాణి పాల్గొన్నారు.

### ఐనవోలు జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం: మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః ఐనవోలు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఐనవోలు జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాట్లపై మంత్రి సురేఖ ఆదివారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే నాగరాజు, అధికారులు హాజరయ్యారు. ఈ జాతర సంక్రాంతికి మొదలై ఉగాది వరకూ జరగనున్నది. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు జాతర ముగిసే వరకూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మేడారం, ఐనవోలు, కొమువెల్లి జాతర నిర్వహణను ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకుందన్నారు. మేడారం మహాజాతర సవ్యంగా జరిగేలా మంత్రి సీతక్క, తాను ముందుండి పనిచేస్తామని తెలిపారు. గతంలో కంటే ఈ ఏడాది భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. జాతర స్పెషల్ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకుంటామని.. త్వరలోనే ఈ నిర్ణయం వెల్లడిస్తామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## యాదాద్రికి
# పోటెత్తిన భక్తులు

తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి: యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి ధర్మ దర్శనానికి రెండు గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతోంది. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. కాగా తెలంగాణలో సుప్రసిద్ధమైన యాదగిరిని ఒక ఆంధ్రా అయ్యోరు చెప్పినదానికి విలువనిచ్చి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రిగా మార్చడం అప్రజాస్వామికమని ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి అన్నారు.

తెలంగాణలో ఎందరో ఆ దేవుని పేరు పెట్టుకున్న యాదగిరిలున్నారని, ఆ దేవుని మీద గురి ఉన్నదని, పాత కృష్ణా జిల్లాలో వేదాద్రి ఉన్నది... దాని వికృతియే యాదాద్రి. ఈ వికృతి మనకెందుకు?.. తెలంగాణ ప్రాంతీయతను ప్రతిబింబించే పురాతన, సనాతన యాదగిరి పేరునే పునరుద్ధరించవలసిందిగా కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నానన్నారు. అలాగే భద్రాచలాన్ని భద్రాద్రిగా మార్చారని, కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు భద్రాచలం రోడ్ అనే ఉందని, ప్రజాప్రభుత్వంలో ప్రజల వ్యవహారంలో ఉన్న పేర్లే ఉండాలి కనుక యాదగిరి భువనగిరి జిల్లా అని, భద్రాచలం కొత్తగూడెం జిల్లా అని మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని చెన్నకేశవరెడ్డి అన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి**



తెలంగాణ ఉద్యమకారుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ఎజెండా చర్చ జరిగింది. భవిష్యత్తు కార్యాచరణ కోసమై 3 తేదీ.12.00 గంటల వరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కి అందరూ రావాలని అనుకోవడం జరగింది. ఉద్యమకారుల జేఏసీకి తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్‌ను చైర్మన్ గా, సీనియర్ జర్నలిస్ట్ తొలి దశ మల్లీ దశ పోరాట యోధుడు పాశం యాదగిరి, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, ప్రొఫెసర్ కాశీం, కన్వీనర్లుగా ఉంటారని తెలిపారు. మిగతా సభ్యులు కో- కన్వీనర్లుగా, కమిటీ సభ్యులుగా ఉండి పని చేయడం జరుగుతుందన్నారు. ఉద్యమకారుల సమావేశంలో ప్రధానంగాతెలంగాణ ఉద్యమకారులకు 250 గజం స్థలం ఇవ్వాలని, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం కూడా చేయాలని, ఉద్యమకారుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఆరోగ్య భద్రత కల్పించాలని, తెలంగాణలో ఆర్టీసీ బస్సు పాసును కేటాయించాలని, ఉద్యమకారులు వయసు పైబడిందని కాబట్టి ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితిల్లో బ్యాంకుతో వడ్డీ లేకుండా కోటి రూపాయలు వరకు లోన్ ఇప్పించాలని, వ్యాపారం చేసుకుని బతకడానికి దోహదపడుతుందని పలు అంశాలపై తీర్మానం చేశారు. ఇంకేమైనా చెప్పదలుచుకున్న వాళ్ళు 3తేదీన నిర్వహించే సమావేశంలో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వగలరని సూచించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ
## పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల కూకట్ పల్లి వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 32వ వార్షిక మహోత్సవ కార్యక్రమాలు దేవాలయ కమిటీ ఛైర్మన్, గురు స్వామి వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం నాడు ఉదయం లక్ష్మి గణపతి హోమం, గోమాత పూజ, 108 కలశముల పూజ, అన్నదానం, సాయంత్రం అయ్యప్ప స్వామి వారి ఊరేగింపుతో కూకట్ పల్లి ఆధ్యాత్మికమయంగా మారింది. ఈరోజు ఉదయం లక్ష్మి గణపతి హోమం, అరాట్ మహోత్సవం, 18 కలశముల పడిపూజ కార్యక్రమం మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి, యోగేశ్వర శర్మ గార్లచే వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 1 జనవరి 2024

suryaeditpage@gmail.com

# భారతీయ సాంప్రదాయం, ఇతిహాసమే సాంస్కృతిక ఇతిహాసం

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-5



వనం జ్వాలా నరసింహారావు
80081 37012



'సకల సృష్టిస్థితిలయాలకు కారకుడైన ఆ ఒక్కడెవరు? ఏక, ఏవ లేదా ఒక్కడే అనే పదాన్ని స్పష్టంగా చెప్పబడినది. ఏకవబ్రహ్మ, ద్వితీయం బ్రహ్మం అంటే ఒక్కడేనని, రెండవవాడు లేడని అర్థం. "అజస్య" అనే ఒక పదాన్ని వేదంలో వాడినారు. అతడు జన్మరహితుడు. ఇది మరొక విశేణం. "అజస్యనాభావధ్యేకమర్పితం తస్మిన్విశ్వాని భువనాని తస్థుః" అంటే అజుని నాభిలోని బ్రహ్మాండంలో సకల భువలాలు ఉన్నవని. అజ్ఞానం మంచు లాంటిది. "నీహారేణ" అన్నారు. ఒక పదార్థాన్ని చూడడానికి మధ్యనున్న మంచు కరగాల్సిన అవసరం వున్నది. పదార్థం వున్నా, దానిని చూసేవాడు వున్నా, మధ్యలో అజ్ఞానం అనే మాయ తొలగినప్పుడే పదార్థం దర్శనము ఇస్తుంది. చీకటిలో తాడును చూసి పాము అని భ్రమపడే వాడికి పోవలసినది చీకటి. అప్పుడే వాస్తవం కనిపిస్తుంది.'

'మానవుడు ఏకాకిగా, వంటరిగా, వేరుగా జీవించలేడు. పశుపక్ష్యాదులు సహితం వంటరి జీవితాన్ని గడుప లేవు. తోడూ, నీడా లేనిది జీవితం సాగదు. ఒంటరి బ్రతుకు ఒక బ్రతుకే కాదు. జీవితంలో ఎక్కువకాలం కలిసి వుండడానికి మగకు ఆడ, ఆడకు మగ తోడు అవసరం. ఈ జంట తోడుకు మాత్రమేకాకుండా గురుతరమైన కుటుంబ బాధ్యతలు నిర్వహించాల్సి వున్నది. సమాజపు స్వరూప, స్వభావాలు ఎటువంటివి అయినా, అది దంపతులు, కుటుంబం మీదనే ఆధారపడతారు. మంచి కుటుంబమే మంచి సమాజమవుతుంది. ఏ ఇద్దరి స్వభావాలు, అభిరుచులు, అభిప్రాయాలు ఒకే తీరుగా వుండవు. ఇది ప్రకృతి రీతి. అలాగైతే ఒక ఆడ, మగ జంటను కూర్చడం అవసరం. కొన్ని పక్షిజాతులలో దాంపత్యం అపూర్వం. మనిషి పశుపక్ష్యాదుల నుండి నేర్చినాడో, లేక, అవసరమే అలా చేసినదో? ప్రశ్నార్థకం! ఆడ, మగను కలపడానికి పవిత్రమైన వివాహ బంధాన్ని ఏర్పరిచినారు. ఈ వివాహ బంధాన్ని నిలపడానికే సాహిత్యంలో అనేక విషయాలు కనిపిస్తాయి'.

'వేద సూక్తంలో అందంగా, రమ్యంగా, మనోహరంగా వివాహం గురించి చెప్పబడినది. వివాహం అనేది ఏనాటిదో తెలియని కాలంలో ఎంతో చక్కగా చెప్పబడినది. ఇందులో వధువుకు ప్రాధాన్యత ఇవ్వబడినది. "గృహిణీగృహముచ్యతే" అనే నానుడి ప్రకారం, ఇటుకలు ఇల్లు కాదు!! ఇల్లాలే ఇల్లగును!!! ఇల్లాలికి ఇంటి మీద, భృత్యులమీద, పశువులమీద, అత్తమామలు, మరుదుల మీద అధికారమిచ్చినారు. "సామ్రాజ్ఞీ" అన్నారు. ఆమె తోడుగా తనను వృద్ధావస్థవరకు నడుపుమని వరుడు ప్రార్థించడం ఆమె అధికారానికి సంకేతం. మరో వేద మంత్రంలో దాంపత్యాన్ని గురించిన ఆశయాన్ని చక్కగా వివరించడం జరిగింది. పిల్లలు, పిల్లల పిల్లలతో ఆడుకుంటూ గడిపే వార్ధక్యం! ఇంతకు మించి ఆశించగలమా? మరో మంత్రంలో సతిని సహితం పదిమంది పుత్రులలో చేర్చి పదకొండవ దానిగా చేసినారు. పదిమందిని కన్న తల్లి, భర్తకు తల్లిలాగా ప్రేమించడమే కోరుకొనేది. శారీరకమైన కామ సంబంధాన్ని వివరించడంతో పాటు మనసుల కలయికను గురించి చెప్పారు వేదంలో.'

'సమాజం అధికభాగం సంతానం మీద ఆధారపడి ఉంది. సంతానమే సమాజపు నిరంతర జీవనం. సంతానం తల్లి మీద, స్త్రీమీద ఆధారపడి ఉంది. కాబట్టి స్త్రీయే సమాజం. స్త్రీ ఎంత సౌశీల్యవతి అవుతే సమాజం అంత సుశీలం అవుతుంది. ఇంటికి వచ్చిన కోడలే కుటుంబానికి మహారాణి. స్త్రీకైనా, పురుషునికైనా అనుకూల దాంపత్యం ఒక వరం. కలిసి ఉన్న దంపతులు కష్టాలను లెక్కచేయరు. ఆనందం సంపదలో లేదు! అనన్యత్వంలో ఉంది!! సుఖ దుఃఖాలు సాపేక్షాలు. కలసి నవ్వడంలో ఎంత ఆనందం ఉందో, కలసి ఏడవడంలోనూ అంత ఆనందం ఉంది!. అన్ని దశల్లోనూ కలసిసాగడం వల్ల హృదయానికి విశ్రాంతి, మనశ్శాంతి. వార్ధక్యం వచ్చినా అదే వలపు, అదే ప్రేమ. కాలం నడుస్తుంటే ప్రేమ పండుతుంది. స్నేహం స్థిరంగా ఉంటుంది. అలాంటి దాంపత్యం ఆశించని వాడు ఎవడు? హిందూ వివాహం పవిత్ర బంధం. దాన్ని మృత్యువు సహితం విడదీయలేదు. అది ఏడేడు జన్మల బంధం. నూరేళ్ల పంట! ఎంతటి సమాజంలోనైనా కుటుంబానిదే అగ్ర స్థానం. కుటుంబమే సమాజానికి మూల కారణం. వేదం సుఖమయ, శాంతిమయ కుటుంబానికి బాటలు పరచింది. ఒక్క స్త్రీ మాత్రమే కాదు సంసార రథానికి స్త్రీ పురుషులు రెండు చక్రాలు. అనుకూల దాంపత్యం సమాజానికి మూల స్థంబం'.

'శరీర నిర్మాణం, అవయవాల కూర్పును గురించి వేదంలో వివరించిన తీరు వైద్య శాస్త్రంలో నాటి ప్రావీణ్యతను తెలియపరుస్తుంది. వేదం శాస్త్రానికి మూలం. ఆయుర్వేదం వైద్యశాస్త్రం. ఆయుర్వేదం కనుగొన్న వేప, తులసి లాంటి వనస్పతులకే మళ్లీ ప్రాధాన్యత కలుగుతున్నది! శతాబ్దాలలోనే అల్లోపతి వైద్యం మీద వ్యామోహం తగ్గుతున్నది. వేల సంవత్సరాల ఆయుర్వేదానికి ప్రాధాన్యత పెరుగుతున్నది! ఇంగ్లీషు వైద్యానిది నివారణ మాత్రమే! రోగి జీవితాతంతం రోగియే! చికిత్స జీవితాంతం కావాల్సిందే. వ్యాధి నిర్మూలన ఇంగ్లీషు వైద్యపు పరిభాషలో లేదు. అది వైద్యం కాదు. వ్యాపారం. వర్తకం. ఆయుర్వేదపు వ్యాధి నిర్మూలన అంటే శరీరంలోని సమస్త అవయవాల నుండి వ్యాధి తొలగిపోవడం అని వేదంలో వివరించారు.'

'వేదంలో రాజకీయాన్ని గురించి స్పష్టంగా ఉన్నది. మేధావిని, సామాజిక నేతను, ధర్మాన్నే రాజును చేస్తుంది అంటుంది వేదం. భారత తాత్త్వికతలో ధర్మం రాజకీయాన్ని శాసించింది. సమాజం రాజకీయాన్ని శాసించింది. ఇలా అనడం మరింత సమంజసం. ప్రస్తుతం రాజకీయం కండకావరం, ధన మదంతో సమాజాన్ని శాసిస్తున్నది. ఇది భారత, పాశ్చాత్య తాత్త్వికతల మౌలిక భేదం. రాజు, రాచరికం, చంచలం కారాదు. స్థిరం కావాలి. ప్రజలు అభిలషించేట్లుగా రాజు రాజ్యం చేయాలి. రాజ్యానికి హాని కలుగకుండ సమాజం, రాజకీయం చూడాలి.'

'గోవుకు వేదం ఎంతో ప్రాముఖ్యతనిచ్చింది. గోవును పవిత్రంగా భావించింది. గోవును దేవత అన్నది. గోవులు, విప్రులు, వేదాలు, పతివ్రతలు, సత్యవచనులు, లుబ్దులు కానివారు, దానశీలురు, ఈ ఏడుగురి వల్లనే భూమి నిలిచి ఉంది. 'ఆవుపాలను గురించి వేదం బహుదా ప్రశంసించింది. ఏనాడైనా పాడి ఆహారానికి తప్పనిసరి. ఎంతో ఆధునికం అనుకుంటున్న ఈ కాలంలోనూ పాడి తప్పని సరి. పాడికి గోవు అవసరం. పాడి జీవనాధారం. భారత వ్యవసాయానికి ఈ నాటికీ పశువే పట్టుగొమ్మ. యజ్ఞానికి నేయి అవసరం. ఆహారానికి సహితం ఘృతం తప్పని సరి. "ఘృతంవినా భోజనమప్రశస్తం". ఇన్నింటి వల్ల గోవు సామాజిక జీవితానికి అవసరం అని అర్థం అయింది.' 'భూమి వ్రేలాడు తున్నదని యజుర్వేదం ప్రవచించింది. భూమి నిరాధారంగా నిలిచి, గాలిలో తేలియాడుతూ, రాలకుండా, నిలిచి ఎట్లా ఉన్నది! "శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య" అంటే, శ్రీమహావిష్ణువు ఆజ్ఞాపించడం వల్ల, భూగోళం ఆకాశంలో, గాలిలో, ఏ ఆధారం లేకుండా నిలిచి ఉంది! ఇది భౌతికం. ఈ భూమండలం మీదనే సకల ప్రాణిజాలం నివసిస్తున్నది. అగ్ని, వరుణ, వాయు దేవుల సహితంగా నరుడు మహీతలం మీదనే నివసిస్తున్నాడు. వేదం వారికోసం ఒక సమాజం, ఒక జీవన విధానం ఏర్పరిచింది. ఇవి నిరంతరం సాగాలంటే "ధర్మం" అవసరం. ధర్మం కొనసాగాలంటే కావాల్సిన అవసరాన్ని శ్లోకం వివరించింది.'

'మానవుడు సుఖజీవనం సాగించడానికి నిరంతర పరిశోధన జరిగింది. తెలుపురంగు మేధావులు యజ్ఞంలో పశుబలి "ఆర్యుల ఆటవిక జీవనం" అంటున్నారు. వేదం 5000 సంవత్సరాలదని పాశ్చాత్య విద్వాంసులు అంగీకరిస్తున్నారు. ఉదాహరణకు పశుబలి తీసుకుందాం. 5000 సంవత్సరాల క్రితపు పశుబలి ఆటవికం అయితే, పొట్ట నింపుకోవడానికి రోజూ లక్షల పశువులను హతమారుస్తున్న జాతి ఆటవికం కంటే అధ్వాన్నం కదా! వేయేళ్ల చరిత్ర గల ఆధునిక యూరోపు, 400 ఏళ్ల చరిత్ర గల అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలు వేలాది సంవత్సరాల నాగరికతను ఏర్పరిచిన వేదాన్ని ఆటవిక జీవనం అనడం అంటే, గ్రుడ్లు వచ్చి తల్లిని వెక్కిరించడమే!! ఇది అధికారమదం. సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం అస్తమించింది! మిగతావీ అస్తమించాలి!! ఇది ప్రకృతి శాసనం. తప్పదు.'

'విప్రులు అంటే మేధావులు. ఇతరులు కూడా మేధావులు కావచ్చు. అది వేరే సంగతి. రాజ్యం చేతులు మారినప్పుడల్లా వ్రేటు పడేది మాత్రం మేధావుల మీదనే! అది ఈనాటికీ సత్యమే! వంది, మాగధ మేధావుల సంగతి వేరే విషయం. వారు ఎవరినైనా స్తుతిస్తారు. నిత్యం స్తుతించే వారు కొల్లలు. సత్యం చెప్పేవారు అరుదు!! ఏ ప్రభుత్వమూ సత్యం సహించదు. దానికి పొగడ్తలు కావాలి. విప్రులు బ్రాహ్మణులు. అనంతర కాలంలో కులం అయింది. కులం కావడం తప్పనిసరి. వృత్తులు వంశపరంపరగా వచ్చాయి. అందువల్ల కొందరు మేధావులు కాని వారూ విప్రులు అవుతారు. కాలక్రమాన ప్రతి సంస్థ స్వప్రయోజనపరుల చేతుల్లో పడుతుంది. అప్పుడవి ఆత్మను కోల్పోయిన నిర్జీవ ప్రతిమలు అవుతాయి! విచిత్రం ఏమంటే సమాజం ఈ నిర్జీవ ప్రతిమలనే గుర్తిస్తుంది! ఇవ్వాల్టి కులాలు అన్నీ అర్థం కోల్పోయిన ఆర్భాటాలే! పూర్వం కులాలున్నాయి కాని నేటి కుల రాజకీయాల్లేవు. ఓట్ల చదరంగంలో కులం పావు అవుతున్నది.'

'విప్రులు సమాజానికి వెన్నెముక లాంటివారు. వారి నిత్య పరిశ్రమ వల్లనే సామాజిక ప్రగతి సాధ్యం. మేధావి నిర్భయంగా తన అభిప్రాయం వెల్లడించగల వాతావరణం వుండాలని వేదం ఆ నాడు గుర్తించింది. సత్యానికి జరామరణాలు ఉండవు. ఏ సమాజానికైనా మేధావుల స్వేచ్ఛ అవసరం. "గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం, బ్రాహ్మణాస్సంతు నిర్భయాః" అనేవి వేదం చేసిన నినాదాలు. భారత చరిత్ర వ్రాసిన కొందరు బ్రాహ్మణులను మతపు గుత్తాధికారులుగా, అత్యాచారాలు చేసినవారిగా వర్ణించి, వాస్తవ విరుద్ధంగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు.'

'భారత ఇతిహాసం సాంస్కృతిక ఇతిహాసం. దాన్ని రాజకీయం చేయడమే ద్రోహం. కులమతాల పేర భారత సమాజాన్ని ఛిన్నాభిన్నం చేయాలనే కుట్రతో ఆంగ్లపాలకులు భారత చరిత్రను వంచించారు. మేధావులతో వప్పించారు. సనాతన కాలం నుండీ భారత సమాజంలో ధర్మం వేరుగానూ, రాజకీయం వేరుగానూ వర్ధిల్లాయి. ధర్మం సమాజాన్ని నిర్మించింది. భారత రాజులు కేవలం పాలించారు. భారత ప్రభువులు ఏనాడూ శాసించలేదు! ధర్మానికీ, రాజకీయానికీ స్పర్థ వచ్చినప్పుడు ధర్మానిదే పైచేయి అయింది. రాజకీయం ధర్మం ముందు లొంగింది. బ్రాహ్మణం ధర్మం అనుకుంటే రాజకీయం క్షాత్రం అయింది. క్షాత్రం, బ్రాహ్మణం పోటీలు పడలేదు. ఒకదాని సరసన ఒకటి వర్ధిల్లాయి. ఒకరి హద్దులను ఒకరు అతిక్రమించలేదు. చాణక్యుడు, విద్యారణ్యుడు ఉదాహరణలు. ఇది భారతీయ సంప్రదాయం. సమాజానికి మెదడు మేధావి. అతని ఆవశ్యకత తెలియపరచింది వేదం.'

'సమాజానికి సర్వస్వం వేదం. జరిగిందీ, జరుగనున్నదీ వేదమే. వర్తమానం వుండదు. అది క్షణకాలంలో భూతకాలం అవుతుంది. మరుక్షణంలో భవిష్యత్ అవుతుంది! ప్రత్యక్షం, అనుమానంతో ఉపాయం దొరకదు. అప్పుడు వేదం ఉపాయం చూపుతుంది. అదే వేదపు వేదత్వం. ప్రత్యక్షం, అనుమానం రెండు ప్రమాణాలు, కొలతలు. ప్రత్యక్షం అంటే కంటికి కనిపించేది. అగ్ని మన ముందు మండుతున్నది. ఇది ప్రత్యక్ష ప్రమాణం. అగ్ని కంటికి కనిపించడం లేదు. దూరంగా పొగ వస్తున్నది. కాబట్టి అక్కడ అగ్ని ఉన్నదని అనుమానం. ఇది అనుమాన ప్రమాణం. ప్రత్యక్ష, అనుమాన ప్రమాణాల వలన అవగతం కాలేదు. అప్పుడు వేదం అవగతం చేయిస్తుంది. అర్థం చేయించడమే వేదపు వేదత్వం. వేదం సనాతనం, సాధ్వి. కొలమానాల్లో ఉత్తమం. ఇంద్రియాలకు అందని విజ్ఞానానికి వేదమే కొలమానం. వేదానికి మాత్రమే గోచరమయ్యే సూక్ష్మార్థం ఉంటుంది. దానికి తర్కం ఎలా ఉపయోగిస్తుంది? తర్కం ఇతర ప్రమాణాల మీద ఆధారపడింది. తర్కం స్వయంగా ప్రమాణం కాదుకదా! వేదం శాస్త్రం మాత్రం కాదు. సకల శాస్త్రాలకూ జన్మనిచ్చింది. అన్నీ వేదం నుంచే ఆవిర్భవించాయి. వేదం వల్లనే జీవితం నిలిచి ఉంది.'ద

(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)


## ఆకలి తీర్చే దేవుళ్ళు



వ్యవసాయ క్షేత్రమే ఆయనకొక
పవిత్ర దేవాలయం
ఆకాశమే గోపుర శిఖరం
కర్షకులే గర్భాలయ దేవుళ్ళు !
తీరొక్క పంటలే పసిడి నగలు
వ్యవసాయ శాస్త్రవేత్తలే పూజారులు
సూర్య చంద్రులే వెలిగే దీపాలు !
కూలీలు పాడేపాటలే భక్తిగీతాలు
చల్లే విత్తనాలే అక్షింతలు
పారే సెలయేరులే తీర్థాలు !
పాడి పంటలే దైవ ప్రసాదాలు
జోడెడ్ల బండ్లే ఊరేగే రథాలు
సమస్త మానవాళే భక్త జనులు
ఈ విశ్వ ప్రాణకోటి ఆకలి తీర్చేది
ఆ కర్షకలోక దేవుళ్ళు !!!

బోనగిరి. పాండురంగ
... 8341212132

## హృదయమా ఎక్కడే? నీ చిరునామా



సుమ పరిమళాలు
వెల్లి విరియగ
క్రొత్త ఆలోచనలు దిద్దుకుంటున్నాయి
చంద్ర బింబం
వెన్నెల కోయిలై
గీతాలాపన చేస్తున్నట్లుంది
చూపుల తారకలు
మణి మాలికలై
ఎదను అలంకరిచుకుంటున్నట్లుంది
అని ఎన్నిసార్లు చెప్పను..!
తనివి తీరని
బంధం- నీది నాది అవ్వాలంటే
వయసు,
అందం అక్కరలేదు
ప్రేముంటే చాలు...!
నూరేళ్ళ ఆనందానికి
ప్రాణమిచ్చే
మనసుంటేచాలు
అని
తెలుసుకొని అర్థంచేసుకొనే
హృదయమా ఎక్కడే?
నీ చిరునామా

డా. బాలాజీ దీక్షితులు పి.వి
8885391722

## అలసిపోకు ఆగిపోకు



కష్టాలు కన్నీళ్లు
ఇరుకులు ఇబ్బందులు
కలతలు వెతలు
జీవితంలో సహజం
నిన్ను నువ్వు వెతుక్కుంటూ వెళ్లు
నీ వ్యక్తిత్వాన్ని వెతుక్కుంటూ వెళ్లు
నీ సమయాన్ని వెతుక్కుంటూ వెళ్లు
నీ కాళ్లకున్న సంకెళ్లు తొలగించు
నీ బంధకాలు తెంచివేయి
ప్రయాణంలో ఎండ వేడిమి నిన్ను
దహించివేయచ్చు
చలిగాలులు ఎముకలను కొరకవచ్చు
అంధకారం నిన్నుచుట్టుముట్టవచ్చు
భీతి బలహీన పరచవచ్చు
తుఫానులో నీ జీవిత నావ చిక్కవచ్చు
అలలకు భయపడితే నావ ఒడ్డుకు చేరదు
మనసును రాతిలాగ మలచు
పడుతూ లేస్తూ
ఎక్కుతూ దిగుతూ
మజిలీ దొరికే వరకు
ప్రయాణం ఆపకు
ఓ బాటసారి! అప్పటివరకు
ఆగిపోకు
అలసిపోకు

అరుణ డేనియల్
9000606889

## తాలుగింజ!!




జవసత్వాలు సర్వం కూడగట్టుకొని
గాడాంధపు చీకటలనొదలి
నల్లరేగడిని చీల్చుకొంటూ
అంకురించెనో పసిమొలక!
చిరుగాలికి సంబరపడుతూ
వెండివెలుగులను ఆస్వాదిస్తూ
మోరనెత్తి నలుదిక్కులనూజూస్తూ
అచ్చెరువొందుతూ పరమానందపడసాగె!

కనుచూపుమేరల్లోనే లేనేలేరు
ధరిత్రి దరిదాపుల్లో నాసాటి కానరారు
ఇలలో నేనిక పూచెద కాచెద
పిందై పండై ఆకశాన్నంటెదనని గెంతసాగె!
పసిప్రాయం పాపం లోకమెరుగక
ఈ మడినే ఎందరోపూచి పండిపోయారనీ
కాలానికి ఎదురీది నిటారుగా
నింగికెదిగారనీ
కాపు కాలంకత్తి తెగకోసి దాచిందనీ!
కానికాలాల్లో జడివానలూ సుడిగాలులూ
వడగాడ్పులూ కబలించే తెగుళ్ళుండేననీ
ఎదిగినతీరూ పండిన పంటల లెక్కలూ
కాలపుపుటల్లో కాపు రాసిపెట్టాడనీ!
తీరిగ్గా చరిత్రపుటల తిప్పిజూడాలనీ
తీరులూ దారులూ ఒడిసిపట్టాలనీ
తెలికవో చిరుమొలక ఎగిరెగిరిపడుతూ
కళ్ళములో జారిపడ్డ తాలుగింజన
జనియించి!

- రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్
0044-07703327908

## యుద్ధమొక నిషా



యుద్ధమొక నిషా
మనిషి యుద్ధానికి బానిస
నిరంతరమూ అదే ధ్యాస
వైరుధ్యమే ఆధునిక భాష
నాగరిక సమాజపు శ్వాస
విశ్వ శాంతి ఓ విరోధాబాస
శాంతి దూతల కంఠ శోష
బధిర లోకానికి సాగర ఘోష
యుద్ధమొక తమాషా
విజ్ఞానపు వెర్రితలల
అజ్ఞానపు దిలాసా

- డా. డి.వి.జి.శంకర రావు ,
మాజీ ఎంపీ, పార్వతీపురం.
94408 36931.

## ఆ బిచ్చగత్తె



ఆ బిచ్చగత్తె
ముడ్చుకొని పడుకుంది
కడుపుజి
మాడ్చుకొని పడుకుంది
రాత్రి కరిగి ఉదయమైనా
చీకటి తొలిగి వెలుగైనా
కదలలేదు మెదలలేదు
గుండె పగిలి పడుకుందా
పొగిలి రగిలి పడుకుందా
ఉలుకు లేదు
పలుకు లేదు
ఇంతకీ పడుకుందా ?
పంజరాన్ని బద్దలు చేసుకొని
ఎగిరిన పావురం కథ ఐతే
బాగుండు

కోటం చంద్రశేఖర్
9492043348

## ఆరాటపడ్డ మనసు



ఆరాటపడ్డ మనసు
త్యాగమని తెలియకనే
బతుకుని అర్పించిన ప్రేమ
యిప్పుడు మౌనంగా రోదిస్తుంది
తల్లివేరును మరచి
ఎదిగి ఆకాశం వైపు చూసే
వార్ని..ప్రశ్నల్ని గాయాలను
మోయడం యిప్పుడు
నిత్యం అనుభవమవుతున్న
జీవితం..
అన్నీ చేయి దాటిపోతున్నాయని
బాధా..
పూలు పూస్తున్నాయి
మనం వేసిన మొక్కలని
ఆనందమా.. చేతల్లో
కృతజ్ఞత తొంగి చూడటం లేదనే
భాదే ముందుకు వస్తున్నది..
గెలిచామా.. ఓడామా..
చౌరస్తా లో
మనసు..సునామీ
అవుతున్నది!

-తంగెళ్ళ పల్లి కనకా చారి
879087 4028

## రైలు బండి

అగ్గిపెట్టెలతో
రైలు బొమ్మలు చేసుకుని
తాటికాయలతో
రైలు పెట్టెలు పెట్టుకుని
చిన్నప్పుడు ఆడుకుంటూ
ఆనందపడే వాడిని
పెద్దయ్యాక మొదటిసారి
చేసిన రైలు ప్రయాణం


ఇప్పటికీ యాదికొస్తుంది
ఎడ్ల బండి ఆగినట్లు
ఎర్ర బస్సు ని ఆపినట్లు
రైలు బండి
ఆగదని ఎరుకైనదప్పుడే
రైలు దగ్గరికి
మనం వెళ్లాలి తప్పా
మన దగ్గరకు రాదని
తెలిసిందప్పుడే
గమ్యం వస్తే
స్టేషన్ వస్తుంది
వచ్చిన ప్రతి స్టేషన్
ఎవరికో ఒకరికి గమ్యం
తెస్తోంది
కులము మతము లేకుండా
మానవజాతి నడవాలని
మనుషుల మధ్య దూరాన్ని
తగ్గిస్తూ
మనసుల భారాన్ని తీరుస్తూ

కదలడంలోనూ.....
కలవడంలోనూ.....
కలపడంలోనూ.....
జీవితం దాగుందని
మార్గ నిర్దేశం చేసింది
తను ఆచరిస్తూ......
మొదటి పెట్టె జననమని
చివరి పెట్టె మరణమని
నట్ట నడుమ భోగిలన్నీ
జీవితమని

చివరి గమ్యం వరకు
ఈ ప్రయాణం తప్పదని
ఆ నట్ట నడుమ నాటకము
తప్పదని
చుక్ చుక్ చుక్ మంటూ
చక చక చక మంటూ
పరుగులు తీస్తోంది హితబోధ
చేసి ......

ఆకుల రఘురామయ్య
8639348188

## విజేత



ఒక బోలెడంత జీవితాన్ని
నా గుండెల్లో దాచుకొని
ప్రయాణం సాగిస్తున్నా!
అనుభవాల రాపిడ్లతో
పదునై పోయిన నేను
ఎన్నో అలలు ఉధృతంగా
కొట్టుకొన్నా
సముద్రంలా గంభీరంగా
పడి ఉన్నా!
ఒక మంచు పర్వతంలా నిటారుగా
నిలబడి ఉంది నా మనసు
ఎంత లోతులో ఉన్నానో నాకే తెలియదు
పైకి మాత్రం హుందాగా ఉంటూ
లోలోపల కరిగి పోతున్నాను ,
సముద్రపు కెరటాలలో కలిసి పోతున్నాను
మనిషి జీవితం రాత్రీ పగళ్ళ రంగుల రాట్నం
భూ గ్రహంతో పాటు మనిషి జీవితం
తిరుగుతోంది
కొన్ని పరిచయాలు పరచు కొన్న
ఎండుటాకుల లాంటివి
ఒక్క గాలి వీచితే అన్నీ ఎగిరి పోతాయి
మళ్ళీ పచ్చని పరిచయాలు
సీతా కోక చిలుకల్లా వాలుతాయి
ఈ జీవన ఉద్యాన వనంలో
ఆకుపచ్చని ఆనందాలు
అంతలోనే శిశిరంలోని ఆకుల్లా వాడి
పోతాయి
సంఘర్షణలలో నలిగి పోయిన
అస్తవ్యస్తమైన జీవితం
ఏదో ఆశల చుక్కాని కనబడుతుందేమో నని
తీరం వెంబడీ పయనించే ఈ జీవన నౌక
ఎన్ని కెరట తిమింగలాలు ఎదురొచ్చినా సరే
తీరానికి సాఫీగా చేరాలనే ఒక దృఢ సంకల్పం
మనిషిని విజేతగా నిలబెడుతుంది!!

వారణాసి భానుమూర్తి రావు
9989073105

## మా బళ్ళు




ఆశలఅన్నం
ముద్దుల
సర్కారుబడి
చదువులే
తిరుగులేని
వెలుగుపూలు
అక్షరం
ఆమడదూరం
అంగట్లో
చదువులబేరం
కళ్ళముందు
జరిగేఘోరం
నిలదీస్తే
ఎందుకు నేరం ?
పేదోళ్ల బిడ్డల
చదువులే
విద్యార్థుల సంఖ్య
తక్కువని
తప్పుకునే
కుంటిసాకులు
బళ్ళు
ముయుటకోసమే
ప్రభువుల
నక్కజిత్తులు

బి ప్రవీణ్
8142460664

## ఉగాది బాలల కథల పోటీ - 2024 కొరకు విద్యార్థుల రచనలకు ఆహ్వానం

తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించి, తద్వారా వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉదేశ్యం తో సిద్దిపేట జిల్లా లోని ప్రభుత్వ మరియు ప్రయి వేటు పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులనుండి కథలను ఆహ్వానిస్తున్నామని సుగుణ సాహితి సమితి కన్వీనర్ భైతి దుర్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ప్రథమ బహుమతి 1500 రూపాయలు, రెండు ద్వితీయ బహుమతులు 1000 రూపాయలు చొప్పున, మూడు తృతీయ బహుమతులు500 రూపాయలు చొప్పున మరియు 300 రూపాయలు చొప్పున 12 ప్రత్యేక బహుమతులను ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మర్పడగ చెన్నకృష్ణారెడ్డి అందిస్తున్నారు.హామీ పత్రంతో పాటు విద్యార్థులు తాము వ్రాసిన కథలను "కన్వీనర్, ఉగాది కథల పోటీ,ప్రతిభ డిగ్రీ కళాశాల, మెదక్ రోడ్ సిద్దిపేట-502103 చిరునామా కు 2024 జనవరి, 31వ తేదీలోగా స్వయంగా,రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపగలరు.పూర్తి వివరాలకు 9959007914 సెల్ నంబర్ లో సంప్రదించవచ్చునని తెలిపారు.

## సత్యానంతర కాలం



సత్యానికి అసత్యానికి అంతరమే
నక్కకు నాక లోకానికి ఉన్నంత
అశ్వత్థామ హతః కుంజరః అన్నంత
కాలం మనిషి అంతరంగ అంతరమే!
సత్యం- అసత్యం పాలు నీళ్లు
ధర్మం- అధర్మం కాలం కాళ్లు
రెండింటి మధ్య 'అ' తో చెల్లు !
సత్యాసత్యాలు ,ధర్మాధర్మాలు
చీకటి వెలుగుల బ్రతుకు గుహలు
వెలుగులో ఉన్న వాడికి చీకటి
చీకటిలో ఉన్నవాడికి వెలుగు
బొమ్మ బొరుసు జీవితం తెలుసు!
యుగాలకు పేరు ముందే పెట్టారో
తరువాత పెట్టారో తెలియదు !
సత్యానంతర కలియుగంలో
సత్యం లో అసత్యం
సత్యాన్ని అన్వేషిస్తే నే
'అ' సత్యం తెలుస్తుంది !

పి.బక్కారెడ్డి
9705315250

# బిజినెస్

## స్థిరంగా బంగారం ధరలు

**● ఈ ఏడాది మొత్తంలో పసిడి రేటు భారీగా పెరిగింది, 2,000 డాలర్లను దాటింది ● ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,071.80 డాలర్ల వద్ద ఉంది ● మన దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి కిలో వెండి రేటు రూ 300 పెరిగింది.**

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు**

హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 58,550 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,870 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,900 వద్దకు చేరింది.

కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ఛ 80,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు**

విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ఛ 58,550 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ63,870 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,900 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 80,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.



# ఐఫోన్ 15పై బంపర్ ఆఫర్



స్మార్ట్ ఫోన్ల వినియోగం ప్రస్తుతం బాగా పెరిగిపోయింది. దాదావు ప్రతిఒక్కరి దగ్గరా స్మార్ట్ఫోన్ ఉందంటే అతిశయోక్తి కాదు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. వీటిపై డిస్కౌంట్లు ఎప్పుడు వస్తాయా అని చాలా మంది ఎదురు చూస్తుంటారు. ఇలాంటి వారి కోసమే ఐఫోన్ 15పై భారీ తగ్గింపు సమాచారం ఇక్కడ ఇస్తున్నాం. కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ చైన్ విజయ్ సేల్స్ తమ ఇయర్ ఎండ్ యాపిల్ సేల్ను తాజాగా ప్రకటించింది. ఐఫోన్ 15 ( 15) సిరీస్తో సహా కొన్ని లేటెస్ట్ యాపిల్ ఉత్పత్తులను తగ్గింపు ధరలకు అందిస్తోంది. ఇందులోనూ ఐఫోన్ 15 సిరీస్పై భారీ డిస్కౌంట్ ప్రకటించింది. ఐఫోన్ 15ప్రో 1టీబీ వేరియంట్ను డిస్కౌంట్పై రూ. 159,990కి కొనుగోలు చేయవచ్చు. ఇక ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ బేస్ 256జీబీ వేరియంట్ను బ్యాంక్ ఆఫర్లు లేకుండానే కేవలం రూ. 148,710లకే లిస్ట్ చేసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డ్ వినియోగిస్తే రూ. 5,000 వరకు అదనపు తక్షణ తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ స్టోర్లలో రూ. 10,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

పాత ఐఫోన్ 14 మోడల్లు కూడా ఆకర్షణీయమైన ధరలకు లభిస్తున్నాయి. కేవలం ఐఫోన్లే కాకుండా మ్యాక్బుక్స్, ఐప్యాడ్లు, యాపిల్ వాచీలు, ఇతర ఉపకరణాలపై కూడా రూ. 5,000 వరకు తగ్గింపును పొందవచ్చు. బేస్ మ్యాక్బుక్ ఎయిర్ ఎం2 ( 2)ని డిస్కౌంట్తో రూ. 96,960కే కొనుగోలు చేయవచ్చు. ఐప్యాడ్ ఎయిర్ ( 5 ) ఆఫర్ల తర్వాత రూ. 50, 680కి అందుబాటులో ఉంది. యాపిల్ సెకండ్ జనరేషన్ ఎయిర్ పాడ్స్ ప్రోని డిస్కౌంట్ తర్వాత కేవలం రూ. 18,990 లకే సొంతం చేసుకోవచ్చు. డిసెంబర్ 31 నుంచి జనవరి 7 వరకు వారం రోజుల పాటు ఈ సేల్ ఉంటుందని విజయ్ సేల్స్ తెలిపింది.

## ఈ వారం మార్కెట్ ఎలా ఉంటుందంటే..



మార్కెట్ ఇప్పటికే ఆల్టైమ్హైలో ఉంది. ప్రస్తుతం ఉన్న స్థానం నుంచి పెరుగుతుందా.. ఫెడ్ కీలక వడ్డీరేట్లు తగ్గించనుందనే సంకేతాలతో రానున్న రోజుల్లో మార్కెట్ ఎలా స్పందిస్తుంది.. వచ్చేవారం మార్కెట్ వైఖరి ఎలా ఉండబోతుంది.. వంటి అంశాలపై ప్రముఖ స్టాక్మార్కెట్ అనలిస్ట్ కారుణ్యారావు మాట్లాడారు. మార్కెట్ ఆల్టైమ్హైను చేరింది. దాంతో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు కొంత ఆందోళన చెందుతారు. కానీ చాలా కాలంగా మార్కెట్లో ఉంటున్నవారు అంతగా కంగారుపడి ఇక్కడి నుంచి మార్కెట్ తగ్గుతుందేమోనని స్టాక్లను విక్రయించే ప్రయత్నం చేయరు. అయితే నిజంగా మార్కెట్ ఇంతలా పెరిగినవుడు కొంత కరెక్షన్ రావొచ్చు. కానీ గతంలోలాగా చాలా తగ్గిపోతుందనే సంకేతాలు మాత్రం ప్రస్తుతానికి లేవు. నిజంగా మార్కెట్లు తగ్గుతాయనే లాజిక్ ఉంటే కొనుగోలు, విక్రయంపై నిర్ణయం తీసుకోవాలి. కానీ ఎలాంటి అవగాహన లేకుండా, సరైన కారణం లేకుండా మార్కెట్లో పొజిషన్ తీసుకోవడంతో నష్టపోవాల్సి ఉంటుంది. ఈ ఏడాది మార్కెట్లు భారీగా పెరిగాయి. నిఫ్టీ దాదావు 18 శాతం పుంజుకుందని నిపుణులు చెబుతున్నారు. కానీ 2024లో మార్కెట్లు కొంత కన్సాలిడేషన్లో ఉండే అవకాశం ఉందని సమాచారం. అయితే గత కొన్నేళ్లుగా జనవరిలో మార్కెట్లు నష్టాల్లోనే ఉన్నాయి. ఈసారి నష్టాల్లో కాకుండా లాభాల్లోకి మారుతాయానే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయంగా మార్కెట్లో తీవ్ర అనిశ్చితులు లేకపోవడం, దేశీయ మార్కెట్లో సానుకూలత వంటి అంశాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలుస్తుంది. ఫెడరల్ రిజర్వ్బ్యాంక్ కీలక వడ్డీరేట్లు తగ్గుస్తుందనే సంకేతాలు ప్రధానంగా ఐటీ కంపెనీలకు బలం చేకూర్చాయి. దాంతో ఐటీ స్టాక్లో భారీగా ర్యాలీ కనిపిస్తోంది. ఇది మరిన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. అయితే క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఈసారి కూడా కొన్ని దిగ్గజ ఐటీ కంపెనీలు ఊహించిన ఫలితాలు ప్రకటించకపోవచ్చు. దాంతో కంగారుపడి మంచి కంపెనీ స్టాక్లు అమ్మేయకుండా పడిన ప్రతిసారి ఎస్ఐపీ విధానంలో కొంతమేర కొనుగోలు చేయాలి. కంపెనీలు ఐపీఓల ద్వారా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్న తరుణంలో మార్కెట్ వర్గాలు పబ్లిక్ ఇష్యూలపై కన్నేయొచ్చు. ఆర్థిక అగ్రరాజ్యాలు అమెరికా, చైనాలు వెల్లడించే స్థూల ఆర్థిక గణాంకాలు ఈక్విటీ మార్కెట్ల దిశను ప్రభావితం చేసే వీలుంది. వీటితో పాటు సాధారణ అంశాలైన క్రూడాయిల్ ధరలు, రూపాయి కదలికలపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించవచ్చు. అధిక వాల్యుయేషన్లు, ఎల్నినో ఆందోళనలు, ప్రపంచ ఆర్థిక మందగమనం పరిణామాల నేపథ్యంలో స్వల్ప కాలం పాటు స్టాక్ సూచీలు రికార్డు స్థాయిల వద్ద స్థిరీకరణకు లోనవచ్చు.




## భారత్కు మించింది లేదు
# యూట్యూబ్ ఎండీ ఇషాన్ ఛటర్జీ

ప్రతిభావంతులైన, ఔత్సాహికులైన యువతకు ప్రస్తుతం భారత్కు మించిన మెరుగైన ప్రదేశం మరొకటి లేదు. ఈ మాట అంటున్నది ఎవరో కాదు.. యూట్యూబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఇషాన్ ఛటర్జీ. ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థి అయిన ఇషాన్ ఛటర్జీ గత సంవత్సరం యూఎస్ నుంచి భారత్కు తిరిగి వచ్చారు. హెచ్పీఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇటీవల హైదరాబాద్ వచ్చారు. ఎన్డీటీవీతో పలు విషయాలు వెల్లడించారు. భారత్లో రాబోయే 10 సంవత్సరాలు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. భారత్ అత్యంత వైవిధ్యమైన, డైనమిక్ ఉత్తేజకరమైన మార్కెట్ అని పేర్కొన్నారు.

భాషతో సంబంధం లేకుండా దేశంలోని మారుమూల ప్రాంతాలకు చెందిన కంటెంట్ క్రియేటర్లకు సైతం యూట్యూబ్ వేదికను కల్పించిందన్నారు. ఇషాన్ ఛటర్జీ పాఠశాల విద్యాభ్యాసం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో సాగింది. ఢిల్లీలోని సెయింట్ స్టీపెన్స్ కాలేజీ నుంచి డిగ్రీ చేసిన ఆయన అమెరికాలోని వార్టన్ స్కూల్ యూనివర్సిటీ నంచి ఎంబీఏ పూర్తి చేశారు. యూట్యూబ్కు ముందు ఇషాన్ ఛటర్జీ గూగుల్, మెకెన్సీ కంపెనీల్లో పనిచేశారు.

## అంబానీ సంపద
# రూ.83,248 కోట్లు

రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ 2023లో రూ.83,248 కోట్ల సంపాదనతో ఫస్ట్ ప్లేస్లో నిలిచారు. రూ.78 వేల కోట్ల సంపాదనతో హెచ్సీఎల్ టెక్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ రెండవ స్థానంలో ఉన్నారు. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ అత్యధికంగా రూ.83,248 కోట్ల సంపాదనతో నంబర్వన్ స్థానంలో నిలిచారు. ఓపీ జిందాల్ గ్రూప్ మాజీ చైర్ పర్సన్ సావిత్రి జిందాల్ మొత్తం నికర విలువ 24.7 బిలియన్ డాలర్ల సంపాదనతో మూడవ అత్యంత సంపన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె తన సంపదను జిందాల్ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్ జిందాల్ ఎనర్జీ వంటి గ్రూప్ కంపెనీల నుంచి పొందారు. తాజాగా ఆమె సంపాదన 8.93 బిలియన్ డాలర్లు పెరిగింది. న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీకి 2023 సంవత్సరం కలిసి వచ్చింది. ఈ 12 నెలల్లో ఆయన 9.98 బిలియన్ డాలర్లు (దాదావు రూ.83,248 కోట్లు) సంపాదించారు. దీంతో ఆయన మొత్తం సంపాదన 97.1 బిలియన్ డాలర్లకు చేరింది. అంబానీ భారత్లోనే అత్యంత సంపన్నుడే కాదు... ప్రపంచవ్యాప్తంగా 13వ సంపన్న వ్యక్తి కూడా. ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ నుంచి భారీ ఆదాయం రావడం, ఆర్ఐఎల్ స్టాక్ 9 శాతం పెరగడం, విభజన తర్వాత జియో ఫైనాన్షియల్ స్టాక్ లిస్టింగ్ కారణంగా ఇంత డబ్బు వచ్చింది. హెచ్సీఎల్ టెక్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ రెండవ స్థానంలో ఉన్నారు. ఈ సంవత్సరం ఆయన సంపద 9.47 బిలియన్ డాలర్లు (దాదావు రూ.78 వేల కోట్లు) పెరిగి 34 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఐటీ



రంగానికి ఈ సంవత్సరం బాగా లేనప్పటికీ హెచ్సీఎల్ టెక్ షేర్లు 41 శాతం పెరిగాయి. ఓపీ జిందాల్ గ్రూప్ మాజీ చైర్పర్సన్ సావిత్రి జిందాల్ 8.93 బిలియన్ డాలర్లు సంపాదించి మూడవ స్థానంలో నిలిచారు. ఆమె తన సంపదను జిందాల్ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, జిందాల్ ఎనర్జీ వంటి గ్రూప్ కంపెనీల నుంచి పొందారు. దీంతో మొత్తం సంపాదన 24.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. మరో విశేషం ఏంటంటే సావిత్రి అత్యంత ధనిక భారతీయ మహిళగానూ రికార్డులకు ఎక్కారు. డీఎల్ఎఫ్ చైర్మన్ కుశాల్ పాల్ సింగ్కు కూడా ఈ ఏడాది కనకవర్షం కురిసింది. డీఎల్ఎఫ్ షేర్ ధరలో 91 శాతం పెరుగుదల కారణంగా సంపద 7.83 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుతం సింగ్ నికర విలువ 16.1 బిలియన్ డాలర్లు.

**నాలుగో స్థానంలో షాపూర్ మిస్త్రీ**

షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ను నియంత్రిస్తున్న షాపూర్ మిస్త్రీ ఈ ఏడాది తన సంపదకు 7.41 బిలియన్ డాలర్లు జోడించారు. ఆయన నికర విలువ ఇప్పుడు 35.2 బిలియన్ డాలర్లు. 2023లో తమ నికర విలువను బాగా పెంచుకున్న ఇతర బిలియనీర్లలో ఆదిత్య బిర్లా గ్రూప్కు చెందిన కుమార్ మంగళం బిర్లా (7.09 బిలియన్ డాలర్లు), రవి జైపురియా (5.91 బిలియన్ డాలర్లు), సన్ ఫార్మా దిలీప్ సంఘ్వి (5.26 బిలియన్ డాలర్లు), లోధా గ్రూప్ మంగళ్ ప్రభాత్ లోధా (3.91 బిలియన్ డాలర్లు), ఎయిర్టెల్ నుంచి సునీల్ మిట్టల్ (3.62 బిలియన్) ఉన్నారు.

ప్రస్తుతం రెండవ అత్యంత సంపన్న భారతీయుడైన గౌతమ్ అదానీ 2023లో విపరీతంగా డబ్బులు పోగొట్టుకున్నారు. అనేక కంపెనీలలోని షేర్లను భారీగా విక్రయించడం వల్ల 37.3 బిలియన్ డాలర్లను కోల్పోయారు. అదానీ మొత్తం నికర విలువ ఇప్పుడు 83.2 బిలియన్ డాలర్లకు తగ్గింది. సంవత్సరం ప్రారంభంలో నష్టపోయిన అనేక అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు ఇంకా కోలుకోలేదు. వాటిలో అదానీ ఎంటర్ప్రైజెస్ (2023లో 26 శాతం తగ్గుదల), అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (59 శాతం తగ్గుదల), అదానీ గ్రీన్ ఎనర్జీ (15 శాతం తగ్గుదల), అదానీ టోటల్ గ్యాస్ (72 శాతం తగ్గుదల), అదానీ విల్మార్ (41 శాతం తగ్గుదల), ఏసీసీ ( 9 శాతం), అంబుజా సిమెంట్స్ (1 శాతం) ఎన్డీటీవీ (23 శాతం) ఉన్నాయి. రిటైల్ చైన్ డి-మార్ట్ను నడుపుతున్న రాధాకిషన్ దమానీ, 187 మిలియన్ డాలర్లను కోల్పోయారు. కంపెనీ షేర్లు 2023లో ఫ్లాట్గా ఉన్నాయి.

## కొత్త డూడుల్తో
# 2023కి బై బై..



2023కి ముగింపు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టేందుకు సందర్భానుసారంగా కొత్త డూడుల్తో అందరినీ ఆశ్చర్యపరిచే గూగుల్.. ఈ కొత్త డూడుల్తో 2023కి వీడ్కోలు చెప్తోంది. 2023లో చివరి రోజును సెలబ్రేట్ చేసుకుంటూ గూగుల్ రూపొందించిన యానిమేటెడ్ డూడుల్ అందరినీ ఆకట్టుకుంటోంది.

మధ్యలో ఉండే ని డిస్కో బాల్గా మార్చింది. దానిపై స్మైలీ చిహ్నం ఉంచి, 2023 అంకెల్ని రిబ్బన్లలో అలంకరించింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ కొత్త డూడుల్ మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటోంది. కొత్త ఏడాదిలో అడుగు పెట్టగానే అందరూ నూతన సంవత్సరంలో చేయాల్సిన పనుల గురించి ఆలోచిస్తుంటారు. అందరూ సంతోషంగా ఉంటూ తమ జీవితాల్లో విజయాలను అందుకోవాలని కోరుకుంటున్నా అని గూగుల్ పేర్కొంది.

2011 నుంచి ప్రతి ఏటా డిసెంబరు 31న ప్రత్యేకమైన డూడుల్తో గూగుల్ సంవత్సరానికి ముగింపు పలుకుతుంది.

చాలా దేశాల్లో డిసెంబరు 31ని ఓల్డ్ ఇయర్ డే లేదా సెయింట్ సిల్వెస్టర్ డే అని కూడా అంటారు. నూతన సంవత్సరాన్ని కొత్తగా, ఉత్సాహంగా మొదలు పెట్టేందుకు ఇంకో అవకాశం వచ్చిందని దీని అర్థం. గతంలో జరిగిన విషయాలను ఓ పాఠంగా మలుచుకొని కొత్త సంవత్సరంలోకి ప్రవేశించాలని చెబుతారు.

# ఫోన్ పే.. గూగుల్ పే న్యూ రూల్స్




2024 కొత్త సంవత్సరం.... ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుండగా, ఏడాది ఆరంభంలోనే కొన్ని విషయాల్లో పెను మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇది సామాన్యుల జేబులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. వచ్చే ఏడాది చాలా పెద్ద మార్పులు వస్తాయి. లోక్సభ ఎన్నికలు కూడా 2024లోనే జరగాల్సి ఉంది. ఇది కాకుండా, సిమ్ కార్డ్, జీఎస్టికి సంబంధించి పెద్ద అప్డేట్ కూడా వచ్చింది. మొత్తంమీద జనవరి 1 నుంచి 8 విషయాలు మారుతున్నాయి. ఇందులో గ్యాస్ సిలిండర్ ధర నుంచి వాహనాల ధరల వరకు అన్నీ ఉన్నాయి. జనవరి 1 నుంచి డబ్బుకు సంబంధించి ఎలాంటి మార్పులు జరగబోతున్నాయో తెలుసుకుందాం. యుపిఐ డీయాక్టివేట్ : జనవరి 1 నుంచి ఒక సంవత్సరం పాటు మూసివేయబడినయుపిఐ ఖాతాలు మూసివేయబడతాయి. బ్యాంకులు, ఫోన్పే, పేటిఎం, గూగుల్పే వంటి థర్డ్ పార్టీ యాప్లు కూడా జనవరి 1 నుంచి అటువంటి యుపిఐ ఐడి లను డీయాక్టివేట్ అవుతాయి. అంటే అన్ని యూపీఐ ఐడీలు అనుకుంటే పొరపాటే. ఏడాది పాటు ఎలాంటి లావాదేవీలు జరగని యూపీఐ ఐడీలను మాత్రమే డీయాక్టివ్ కానున్నాయి. సిమ్ కార్డ్ మార్పిడి కోసం నియమాలు: జనవరి 1 నుంచి సిమ్ పొందడానికి డిజిటల్ కెవైసి పొందడం అవసరం. టెలికమ్యూనికేషన్ శాఖ పేపర్ ఆధారిత కెవైసిని నిలిపివేయడమే దీనికి కారణం. ఐటిఆర్ ఫైలింగ్ : మీరు జనవరి 1 నుంచి ఐటిఆర్ ఫైలింగ్ కోసం పెనాల్టీ చెల్లించవలసి ఉంటుంది. వాస్తవానికి ఆలస్యమైన ఐటిఆర్ రిటర్న్ను ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 చివరి తేదీ.పూర్తయ్యింది కాబట్టి ఈ పరిస్థితిలో జనవరి 1 నుంచి జరిమానా విధించడం జరుగుతుంది.

పార్శిల్ పంపడం ఖరీదైనది : కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి పార్శిల్ పంపడం ఖరీదైనది. ఓవర్సీస్ లాజిస్టిక్స్ బ్రాండ్ బ్లూ డార్ట్ పార్శిల్ పంపే రేటును 7 శాతం వరకు పెంచింది. గ్యాస్ సిలిండర్ ధరలు : గ్యాస్ సిలిండర్ ధరలు ప్రతి నెల మొదటి తేదీన నిర్ణయించబడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏడాది తొలిరోజే సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ధరలపై భారీ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. వాహనాల కొనుగోలు ఖరీదైనది : జనవరి 1 నుంచి దేశంలోని అనేక పెద్ద కార్ల కంపెనీలు వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించాయి.

ఈ జాబితాలో లగ్జరీ వాహనాల పేర్లు కూడా ఉన్నాయి. పాస్పోర్ట్-వీసా నియమాలు : 2024 సంవత్సరం నుంచి విదేశాలలో చదువుతున్న విద్యార్థులు ఉద్యోగం కోసం తమ చదువు ముగిసేలోపు వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అంటే అప్పటి వరకు ఏ దేశానికి చెందిన విద్యార్థులు వారి కోర్సు పూర్తయ్యే వరకు వర్క్ వీసాకు మారలేరు.

## కొండెక్కిన కోడిగుడ్డు..
# సెంచరీకి చేరువలో డజన్



వారాంతం వచ్చిందంటే.. నాన్ వెజ్ ఉండాల్సిందే. ముక్కలేకపోతే ముద్దదిగని నాన్ వెజ్ ప్రియులెందరో ఉన్నారు. కార్తీకమాసం పూర్తయిందో లేదో.. చికెన్ ధరలు పెరిగిపోయాయి. మటన్ సంగతైతే చెప్పనక్కర్లేదు. సామాన్యుడు ఆ వైపు చూస్తే.. జేబుకు చిల్లుపడినట్లే. చికెన్ కూడా కొనలేని వారు.. కోడిగుడ్లనే నాన్ వెజ్ గా తింటారు. ఇప్పుడు వాటి ధరలు కూడా అకస్మాత్తుగా పెరిగిపోయాయి. గతంలో డజన్ కోడిగుడ్ల ధర రూ.66 ఉంటే.. ఇప్పుడు రూ.84కు పెరిగింది. అంటే ఒక్క గుడ్డు ధర రూ.7 పలుకుతోందనమాట. కోడిగుడ్లలో ప్రొటీన్ ఉంటుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ప్రతిరోజూ వీటిని తింటుంటారు. వారంరోజుల్లోనే డజన్ కోడిగుడ్లపై రూ.18 రూపాయలు పెరగడంపై వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోడిగుడ్ల ధర అమాంతం పెరగడానికి కారణం.. కోళ్ల దాణా ధరలు పెరగడమేనని వ్యాపారులు చెబుతున్నారు. కిలో రూ.15-రూ.17 వరకు ఉంటే.. ఇప్పుడు కిలో దాణా ధర రూ.28కి పెరిగింది. దాణా ఖర్చులు పెరగడంతోనే గుడ్డు ధరలను పెంచాల్సి వచ్చిందని కోళ్ల ఫారాల నిర్వాహకులు తెలిపారు. దాణా ధరల పెరుగుదల, డిమాండ్ కు తగిన గుడ్ల ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెంచినట్లు వివరించారు.

## రసూల్పురాకు చెందిన లాహిరి కోమారవెల్లికి
# తెలంగాణ స్టేట్ సెయిలింగ్ ఛాంపియన్షిప్

హుస్సేన్ సాగర్ హైదరాబాద్లో జరిగిన తెలంగాణ స్టేట్ సెయిలింగ్ ఛాంపియన్షిప్లో సబ్ జూనియర్స్లో ప్రయాణించిన మూడు రేసులను గెలిచిన హైదరాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉద్భవ్ పాఠశాల రసూల్పురాకు చెందిన లాహిరి కోమారవెల్లితో ఇది అమ్మాయి శక్తి నిరూపితమైంది. లాహిరిని ఆమె సోదరి దీక్షితా నిశితంగా అనుసరించింది, ఆమె రెండవ స్థానంలో నిలిచింది, తరువాత వికారబాద్కు చెందిన టాప్ సీడ్ బన్నీ బొంగూర్ కొంచెం రూపంలో లేదు, కాని ఇప్పటికీ అబ్బాయిలలో అగ్రస్థానంలో ఉన్నాడు. వినోద్ దుండూ మరియు సత్విక్ ధోకి , అబ్బాయిలలో 2 మరియు 3 ని పూర్తి చేయడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచారు.

లా తేలికపాటి గాలులు కేవలం 31 కిలోల దూరంలో ఉన్న లాహిరికి సహాయం చేయగా, ఆమె సోదరి 45 కిలోల వద్ద ఉంది, అండర్ 16 ఛాంపియన్షిప్లో ఆమెకు గణనీయమైన ప్రతికూలతను ఇస్తుందితేలికపాటి నావికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సగం రిగ్ సెయిల్స్ ఉపయోగించి లైట్ ఫ్లీట్ వలె జూనియర్లు రేవు ప్రయాణిస్తారు.

# ఈక్విటీ కోసం ఎమ్మోఫర్స్ ఆటోటెక్ లిమిటెడ్

హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖ ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీదారు అయిన ఎమ్మోఫర్స్ ఆటోటెక్ లిమిటెడ్ (ది కంపెనీ) తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ( ను బిఎస్ఈ ఎస్ఎంఈ తో దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సమర్పణలో 55,00,000 ఈక్విటీ షేర్ల తాజా జారీ ఉంది, ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్. నియమించబడింది డిఆర్హెచ్పి ప్రకారం, కంపెనీ రూ. ఐపిఓ నుండి 10 కోట్లు దాని ఇటీవల కొనుగోలు చేసిన అనుబంధ సంస్థ - ఎమ్మోఫర్స్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇఎంఎస్పిఎల్) లో, హిమాచల్ ప్రదేశ్ లోని జర్మజ్రీ వద్ద కొత్త ఉత్పాదక కర్మాగారాన్ని ఏర్పాటు చేసినందుకు, ఈక్విటీ లేదా రుణ రూపంలో పని చేయవలసిన అవసరాన్ని తీర్చడానికి టర్మ్ లోన్ ఆఫ్ అనుబంధ సంస్థ కోసం మూలధనం మరియు మార్జిన్ డబ్బు మరియు రూ. లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ఎమ్మోఫర్స్ ఆటోటెక్ లిమిటెడ్ రిజిస్ట్రార్. పని మూలధన అవసరాలను తీర్చడానికి మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం 27 కోట్లుగా ఉంది . హిమాచల్ ప్రదేశ్ లోని బాడి ఫిబ్రవరి 2024 లో ప్రారంభమవుతుందని, ఆటోమోటివ్ / ఇంజనీరింగ్ పరిశ్రమలు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసం ఆటోమోటివ్ / ఇంజనీరింగ్ పరిశ్రమలు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసం రోటవేటర్లు / ఇతర వ్యవసాయ పనిముట్లు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసంఈఎంపిఎస్ఎల్ తయారు చేయ బోతోంది. ఈ ఐపిఓ ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ, ఎమ్మోఫర్స్ ఆటోటెక్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అశోక్ మెహతా మాట్లాడుతూ, వివిధ రకాల డ్రైవ్ట్రెయిన్ భాగాలకు ఒక-స్టాప్ పరిష్కారం కావడం వల్ల మా వినియోగదారులకు ఇష్టపడే సరఫరాదారుగా ఉంటుంది, పెద్దగా ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది లాజిస్టిక్స్ అండ్ మేనేజ్మెంట్ బ్యాండ్విడ్త్. యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్ మరియు భారతదేశంతో సహా దాని ఉత్పాదక సామర్థ్యాలను విస్తరించడానికి మరియు యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా మేము యోచిస్తున్నామన్నారు.

# ఆజాద్ ఇంజినీరింగ్ లిస్టింగ్ అదుర్స్

డిల్లీ: ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు గురువారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి ). ఇష్యూ ధర రూ.524తో పోలిస్తే బీఎస్ఈలో 35.49 శాతం ప్రీమియంతో రూ.710 దగ్గర అరంగేట్రం చేసింది. ఎన్ఎస్ఈలో 37.40 శాతం పుంజుకొని రూ.720 దగ్గర ట్రేడింగ్ ప్రారంభించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.4,219.19 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు కనీసం 28 షేర్లకు రూ.14,672 పెట్టుబడిగా పెట్టారు. వారికి లిస్టింగ్లో ఒక్కో లాట్పై రూ.5,488 లాభం వచ్చింది. గత శుక్రవారం ముగిసిన ఆజాద్ ఇంజినీరింగ్ ఐపీఓకు 80.60 రెట్ల స్పందన లభించిన విషయం తెలిసిందే. రూ.240 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు రూ.500 కోట్లు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించారు. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.499- 524గా నిర్ణయించారు. సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, చమురు పరిశ్రమలకు చెందిన కంపెనీలకు ఆజాద్ ఇంజినీరింగ్ తమ ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. జనరల్ ఎలక్ట్రిక్, హనీవెల్ ఇంటర్నేషనల్, మిట్సుబిషీ హెవీ ఇండస్ట్రీస్, సీమెన్స్ ఎనర్జీ, ఈటన్ ఏరోస్పేస్, ఎంఏఎన్ ఎనర్జీ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఆజాద్ ఇంజినీరింగ్కు కస్టమర్లుగా ఉన్నాయి. ఆజాద్ ఇంజినీరింగ్లో సచిన్ తెందూల్కర్, సైనా నెహ్వాల్, వీవీఎస్ లక్ష్మణ్, పీవీ సింధు, నిఖత్ జరీన్ వంటి ప్రముఖ క్రీడాకారులకు వాటాలున్నాయి. లిస్టింగ్ తర్వాత తెందూల్కర్ పెట్టుబడి విలువ దాదావు ఏడు రెట్లు పెరిగింది. ఈ ఏడాది మార్చిలో ఆయన ఒక్కో షేరును రూ.3,423 చొప్పున 14,607 షేర్లను కొనుగోలు చేశారు. తర్వాత కంపెనీ రూ.10 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.2 ముఖ విలువ కలిగిన ఐదు షేర్లుగా విభజించింది . అలాగే ఒక్కో షేరుకు మరో ఐదు షేర్లను బోనస్గా జారీ చేసింది.



# తెలంగాణ ఆర్టీసీలో ఫ్యామిలీ-24, టీ-6 టికెట్ల జారీ నిలిపివేత

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంటుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో జారీ చేసే ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఓ పోస్ట్ పెట్టారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండడం వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను జనవరి 1, 2024 నుంచి పూర్తిగా నిలిపివేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను జారీ చేయాలంటే ప్రయాణికుల గుర్తింపు కార్డులను కండక్టర్లు చూడాలి. వారి వయసును నమోదు చేయాల్సి ఉంటుంది. మహాలక్ష్మి స్కీం వల్ల రద్దీ పెరగడంతో ఫ్యామిలీ-24, టీ-6 టికెట్ల జారీకి కండక్టర్లకు చాలా సమయం పడుతోంది. ఫలితంగా సర్వీసుల ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించవద్దనే ఉద్దేశ్యంతోనే ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను ఉపసంహరించుకోవాలని సంస్థ నిర్ణయించింది.



### ఎర్ర సముద్రంలో రవాణా కంటైనర్‌పై

# క్షిపణి దాడి..!

### అంతర్జాతీయ కూటమి సంయుక్త పహారా తర్వాత జరిగిన తొలిదాడి

అమెరికా నేతృత్వంలో ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్ చేపట్టిన తర్వాత తొలి సారి ఎర్ర సముద్రంలో ఓ రవాణా నౌకపై క్షిపణి దాడి జరిగింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా ధ్రువీకరించింది. ది మెర్స్క హాంగ్జూ అనే కంటైనర్ నౌకపై హౌతీలు క్షిపణి దాడి చేశారు. 10 రోజుల క్రితం అంతర్జాతీయ సంకీర్ణ సేనలు ఎర్ర సముద్రంలో గస్తీ మొదలుపెట్టిన తర్వాత జరిగిన తొలి దాడి ఇది. మరో రెండు బాలిస్టిక్ క్షిపణులను అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ గ్రావ్లీ కూల్చివేసింది. హాంగ్జూపై ప్రయోగించిన క్షిపణులు యెమెన్లోని హౌతీ ఆధీనంలో ఉన్న భూభాగంలో నుంచి గాల్లోకి ఎగిరినట్లు గుర్తించారు. దాడికి గురైనా ఈ నౌక ప్రయాణానికి ఇబ్బంది లేదని అమెరికా దళాలు వెల్లడించాయి. డెన్మార్క్కు చెందిన ఈ నౌక సింగపూర్ పతాకంతో ప్రయాణిస్తోంది. ఇది సింగపూర్ నుంచి ఈజిప్టులోని పోర్టు సయీద్కు ప్రయాణిస్తోంది. డెన్మార్క్ కూడా ఎర్ర సముద్రంలోని అంతర్జాతీయ కూటమిలో చేరిన రెండో రోజే ఈ దాడి జరిగింది. వాస్తవానికి ఈ దాడికి కొద్ది గంటల ముందు అమెరికా నేవీకి చెందిన వైస్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ తాము ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్ చేపట్టిన తర్వాత దాదావు 1200 వాణిజ్య నౌకలను సురక్షితంగా ఎర్ర సముద్రం దాటించామని వెల్లడించారు. వాటిపై ఒక్క డ్రోన్ లేదా మిసైల్ దాడి కూడా జరగలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటల్లోనే హాంగ్జూపై దాడి జరిగింది. ఎర్ర సముద్రంలో దాడులు పెరగడంతో ప్రపంచంలోనే అతిపెద్ద షిప్పింగ్ సంస్థల్లో ఒకటైన మెర్స్క తమ రవాణా నౌకలను సూయజ్ నుంచి మార్గం మళ్లించి.. కేప్ ఆఫ్ గుడ్హోప్ వైపు మళ్లించింది. కానీ, అంతర్జాతీయ కూటమి ఎర్ర సముద్రం రక్షణకు సంయుక్త పహారా చేపట్టడంతో.. తిరిగి ఈ మార్గంలో తమ నౌకలు ప్రయాణిస్తాయని ఇటీవలే పేర్కొంది. ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్ కోసం అమెరికా, ఫ్రాన్స్, యూకేకు చెందిన ఐదు యుద్ధ నౌకలు ఈ సముద్రంలో గస్తీ కాస్తున్నాయి. ఇవి పశ్చిమ గల్ఫ్ ఆఫ్



ఏడెన్, ఎర్ర సముద్రంలో పహారా చేపట్టాయి. ఈ ఆపరేషన్ మొదలైన నాటి నుంచి 17 డ్రోన్లు, నాలుగు యాంటీ షిప్ బాలిస్టిక్ క్షిపణులను ఇవి కూల్చేశాయి. హౌతీలు మాత్రం ఇజ్రాయెల్కు వెళుతున్న నౌకలను లక్ష్యంగా చేసుకొంటామని ప్రకటించారు.

### మాజీ ఎంపీ, సినీ నటి జయప్రదపై

# నాన్ బెయిలబుల్ వారెంట్

ఉత్తర్రపదేశ్: మాజీ ఎంపీ, సీనియర్ సినీ నటి జయప్రదపై ఉత్తర్రపదేశ్ రాంపూర్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. 2019లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన కేసులో న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలిచ్చింది. విచారణకు హాజరు కావాలని కోర్టు పలు మార్లు జయప్రదకు నోటీసులు ఇచ్చినా ఆమె హాజరుకాలేదు. దీంతో న్యాయస్థానం జయప్రదపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. జనవరి 10వ తేదీలోగా కోర్టు ముందు ప్రవేశపెట్టాలని పోలీసులకు ఆదేశించింది.



ఈ నేపథ్యంలో జయప్రదను వెతికేందుకు రామ్పూర్ ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సినీ నటి జయప్రద గురించి తెలియని వారు ఉండరు. నటన నుంచి ఆమె రాజకీయాలవైపు వెళ్లారు. రాజకీయ జీవితం టీడీపీతో మొదలైంది. ఆ తర్వాత ఆమె సమాజ్వాదీ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరవున జయప్రద రాంపూర్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఆమె బీజేపీలో కొనసాగుతున్నారు. ఉత్తర్రపదేశ్ పోలీసులు జయప్రద కోసం వెతుకుతున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనల వెల్లువ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి అధ్వర్యంలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబును కూకట్ పల్లి నిజకవర్గం ఇంచార్జి బండి రమేష్, కో ఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అన్యాయంపై ప్రజలు నిరాశ నిస్పృహలతో ఉన్నారని ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అభినందనీయమన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అయితే హబ్లు ముందుకు దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాలిఫోర్నియాలో భయపెడుతున్న రాకాసి అలలు

- 20-40 అడుగుల ఎత్తు ఎగుస్తున్న సముద్ర కెరటాలు
- వెంచురాలో భయభ్రాంతులకు గురవుతున్న జనం
- కొట్టుకుపోతున్న వాహనాలు
- సముద్రంలోకి వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరికలు



కాలిఫోర్నియా: అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. మూడు రోజులుగా తీరానికి సమీపంలోని నివాసాలపై విరుచుకుపడుతున్నాయి. వీటి ప్రభావంతో చాలా వాహనాలు కొట్టుకుపోయాయి. పలువురు గాయపడ్డారు. అలలు సుమారు 20-40 అడుగుల ఎత్తులో వస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంచురాలో సముద్రపు అలలు దాదావు 10 మందిని ఈడ్చుకువెళితే తాము కాపాడినట్లు ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు చెబుతున్నారు. అలల తాకిడి కారణంగా ఎనిమిది మంది ఆస్పత్రి పాలయ్యారు. భారీ అలల ప్రభావంతో ఈ రాష్ట్రంలోని చాలా తీర ప్రాంతాలను మూసివేశారు. సముద్రపు నీరు చొచ్చుకొస్తుండటంతో వ్యాపార సముదాయాలు కూడా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వెంచురా కౌంటీ తీర ప్రాంతంలో రక్షణ గోడను దాటి అలలు ఎగసిపడుతున్నాయి. దీంతో రోడ్లపై నిలిపి ఉంచిన కార్లు కొట్టుకుపోయాయి. ఇక్కడ చాలా ఇళ్ల గ్రౌండ్ ఫ్లోర్లలోకి నీరు వచ్చినట్లు ఫైర్ కెప్టెన్ బ్రియన్ మెక్గ్రాత్ పేర్కొన్నారు.

గురువారం నుంచి తీర ప్రాంతాల్లో చాలా చోట్ల పరిస్థితి ఇలానే ఉందని వార్తలొస్తున్నాయి. ప్రజలు సముద్రంలోకి వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. హెర్మోస, మాన్హట్టన్, పాలోస్ వెర్డోస్ బీచ్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కాలిఫోర్నియా తీరప్రాంతంలో శనివారం తుపాను ప్రభావంతో భారీగా అలలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. కాలిఫోర్నియా, ఓరెగాన్ తీర ప్రాంతాల్లోని దాదావు 60 లక్షల మంది ఈ ఆలల ప్రభావాన్ని చవి చూస్తున్నారు.

### నూతన సంవత్సరం వేళ

# భారత్‌కు పుతిన్ ప్రత్యేక సందేశం

మాస్కో: ప్రపంచం నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వుతిన్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీ కి శనివారం ప్రత్యేక సందేశాన్ని పంపారు. ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలు, ఈ ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ఆయన గుర్తు చేసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా భారత్కు వుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ.. మాస్కో- భారత్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయని సందేశంలో పేర్కొన్నారు. ఇరు దేశాల సహకారంతో వాణిజ్యం వృద్ధి చెందిందన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉమ్మడి ప్రాజెక్టులు విజయవంతంగా అమలయ్యాయన్నారు. అంతర్జాతీయంగా స్థిరత్వాన్ని, భద్రతను బలోపేతం చేయడానికి రెండు దేశాలు మధ్య ఉన్న సహకారాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా, ఈ ఏడాది షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో), జీ20కి భారత్ నేతృత్వం వహించిన తీరుపై వుతిన్ ప్రశంసలు కురిపించారు. కాగా.. రష్యా మిత్ర దేశాలకు కూడా వుతిన్ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉండగా.. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ నెల 25 నుంచి 29 వరకు రష్యాలో అధికారికంగా పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వుతిన్తో భేటీ అయ్యారు. వచ్చే



ఏడాది భారత్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడు ప్రధాని మోదీ మరోసారి విజయం సాధించాలని వుతిన్ ఆకాంక్షించారు. మోదీ రష్యాలో పర్యటించాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.

## 2న రాజమహేంద్రవరంలో

# తెలుగు భాషా వైభవ శోభా యాత్ర

- అందరికీ ఆహ్వానం - స్వాగతం
- డాక్టర్ కేశిరాజు రాంపస్రాద్

రాజమంర్డి బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ తెలుగు మహాసభలు రాజమహేందర్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో -2024 జనవరి-5,6,7, తారీఖులలో గైట్ ఇంజి నీరింగ్ కళాశాల లో జరుగుతున్నాయని డాక్టర్ కేశి రాజు రాంపస్రాద్ తెలిపారు.



ఈ తెలుగు మహాసభలకు సంఘీభావంగా అవుస్మా ఆధ్వర్యంలో తెలుగు వైభవాన్ని చాటుతూ తెలుగు భాషా వైభవ శోభా యాత్ర నిర్వహిస్తున్నారు. జనవరి 2 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు దండి మార్చ్ సర్కిల్ నుండి తెలుగు భాషా వైభవ శోభా యాత్ర ప్రారంభమై వుష్కర ఘాట్ వద్ద శ్రీ రాజరాజనరేంద్ర విగ్రహం వరకు చేరుకుంటుంది. ఆంధ్ర మేవ జయతే, తెలుగు భాష సుందరం, పలకాలి అందరం, మన జాతి తెలుగుజాతి మన భాష తెలుగు భాష, అన్న నినాదాలతో అన్న నినాదం తో ఈ శోభాయాత్ర సాగుతుందని తెలిపారు. తెలుగు భాషలోని 25 సాహితీ ప్రక్రియల సాహితీ మూర్తుల చిత్ర పటాలను ప్రదర్శిస్తూ వేలాదిమంది విద్యార్థులు తెలుగు వైభవాన్ని చాటుతూ వురవీధుల్లో ముందుకు సాగుతారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ, పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అదిరెడ్డి భవాని, జక్కంవూడి రాజా, మునిసిపల్ కమీషనర్ దినేష్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు బిజెపి రాష్ట్ర వూర్వ అధ్యక్షులు సోము వీర్రాజు, యువ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్, జక్కంవూడి గణేష్ స్థానిక సాహితీ మూర్తులు, నగర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. తెలుగు భాషాభిమానులు, మీడియా మిత్రులు శోభా యాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



# 6 గ్యారెంటీలను అమలు చేయాలి

- పార్లమెంటు ఎన్నికలను సాకుగా చూపొద్దు
- మాజీ మంత్రి హరీశ్ రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారని.. కానీ ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే పార్లమెంట్ ఎన్నికల్కోడ్‌ని సాకుగా చూపి హామీలను అమలు చేయరేమోననిపిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే ఎలా అనే అనుమానాలు ఉన్నాయని చెప్పారు. దరఖాస్తులతో కోడ్ వరకు సాగదీసి కోడ్‌ను సాకుగా చూపి హామీలను అమలు చేయరనిపిస్తుందన్నారు. బడ్జెట్ పెట్టకుండా ఓట్ ఆన్ అకౌంట్ పెట్టి దాటవేస్తారేమోనని అని చెప్పారు. ఫిబ్రవరిలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గైడ్ లైన్స్ లేకుండా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది... నిజానికి మొదట గైడ్ లైన్స్ విడుదల చేయాలని అలా ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారనే స్పష్టత లేదన్నారు. కోడ్ ఇబ్బంది రావొద్దు అంటే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి మూడోవారంలోవు నిబంధనలు విడుదల చేసి ఉత్తర్వులు ఇవ్వాలి.. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరారు. రైతులకు బోనస్ ఇవ్వడంపై ఇప్పుడే నిర్ణయం తీసుకుని జీఓ ఇవ్వాలని చెప్పారు. ఇప్పటి వరకు ఎంత రైతు బంధు వేశారో వైట్ పేపర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కరోనా కాలంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చిందని...అది తమకు రైతుల పట్ల ఉన్న కమిట్ మెంట్ అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తుంటే కోతలు, దాటవేత, ఎగవేతలకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని చిత్తశుద్ధి ఉంటే పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పది లక్షల ఆరోగ్య శ్రీ ని పేదలు ప్రయోజనం పొందారో చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఏఐసీసీ అగ్ర నేతలు ప్రియాంక, రాహుల్ గాంధీ చెప్పారని.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాము చెప్పలేదని సభలో మాట మార్చారని.. ఇది ఎగవేతనే కదా అని ప్రశ్నించారు. ఏ తేదీన ఏ నోటిఫికేషన్ ఇస్తారో డేట్ల వారీగా పేపర్ ప్రకటనలు ఇచ్చారన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన జాబ్ నోటిఫికేషన్ ఇవ్వకుంటే యువతను మోసం చేసినట్టేనని అన్నారు. కేసీఆర్ కార్లను కొన్నది నిజం, బీపీ కోసం ఇచ్చింది నిజమని.. ప్రభుత్వం కొంటే అది ప్రజల ఆస్తి.. మీరు వాడుకోవాలని సూచించారు. కార్లకు బీపీ చేసే మెకానిజం విజయవాడలోనే ఉందన్నారు. అక్కడ దాచారని చెప్పడం సీఎం స్థాయికి తగదని ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు



- తెలంగాణ సీఎంతో మర్యాదపూర్వక భేటీ
- సోషల్ మీడియాలో వెల్లడించిన తెలంగాణ కాంగ్రెస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇవాళ హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన రాఘవేందర్రావు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రేవంత్ రెడ్డికి వుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా ఇరువురి మధ్య సినీ రంగానికి చెందిన పలు అంశాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటో, వీడియోను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది. సీఎం రేవంత్ రెడ్డిని ఇటీవల మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, నాగార్జున-అమల దంపతులు కూడా కలిసిన సంగతి తెలిసిందే.

# న్యూ ఇయర్' సందర్భంగా సైబరాబాద్ పరిధిలో ఆంక్షలు

- మరి కొన్ని గంటల్లో నూతన సంవత్సరాది
- 2024కి స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న హైదరాబాద్
- ఇతరులకు ఇబ్బంది కలగకుండా వేడుకలు చేసుకోవాలన్న పోలీసులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నూతన సంవత్సరం 2024ను ఆహ్వానించేందుకు హైదరాబాద్ నగరం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరాది వేడుకలపై ఆంక్షలు ఉన్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి స్పష్టం చేశారు.

ఆదివారం రాత్ర 8 గంటల నుంచి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని వెల్లడించారు. ఫ్లైఓవర్లు, పీవీ ఎక్స్ ప్రెస్ హైవే, అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పై రాకపోకలు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లేవారికి మాత్రం అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. రోడ్లపై స్టంట్లు చేసేవారిని, మితిమీరిన వేగంతో ప్రయాణించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

ర్యాష్ డ్రైవింగ్ ను గుర్తించేందుకు ప్రత్యేక కెమెరాలు అమర్చామని వెల్లడించారు. వేడుకలు జరువుకునేందుకు అనుమతి కోరిన వారికి తగిన సూచనలు చేశామని చెప్పారు. ఇతరులకు ఇబ్బంది కలగని రీతిలో న్యూ ఇయర్ వేడుకలు జరువుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ అంశంలో పబ్‌ల యాజమాన్యాలు బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు.



# ఓటర్ల నమోదు అక్రమాలపై విచారణ




## బీఎల్ఓలకు షాకాజ్ నోటీసులు జారీ..

తిరుపతి : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఓట్ల దందాపై తెలుగుదేశం పోరాటం ఓ కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తుంది. ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఓట్లు నమోదు చెయ్యడంపై విచారణ జరుగుతోంది. కొంతమంది బీఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నియోజకవర్గంలో ఇతర ప్రాంతాల వ్యక్తుల ముఖాలు సరిగా లేకుండానే వారిని ఓటర్ల జాబితాలో చేర్చడానికి ప్రయత్నించారు. ఇందుకు సంబంధించి 49,956 వేల ఓట్లను చేర్పించడానికి ఫారం సిక్స్ దరఖాస్తులు సమర్పించారని టీడీపీ జాతీయ ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆర్డీఓ నిశాంత్ రెడ్డి దీనిపై విచారణ చేశారు. తిరుపతి రూరల్ మండలంలోని దాదావు 24 వేల ఓటర్ల ముఖాలు సరిగా కనిపించకుండా ఉన్న వారి ఓట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. వారు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలు కూడా సరిగా లేవని తెలుస్తొంది. దీంతో సంబంధిత బీఎల్ఓ లపై విచారణ ప్రారంభించారు. స్థానికేతరుల ద్వారా వారు ఫారం6 తీసుకున్నట్లు తెలుస్తోంది.
మొత్తం మీద నియోజకవర్గంలో ఫారం7 ద్వారా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, జనసేనకు సంబంధించిన ఓట్లను 50 వేలకు పైగా తొలగించారంటూ ఫిర్యాదు అందింది. దీంతోపాటు ఫారం సిక్స్ ద్వారా 50వేల ఓట్లను అదనంగా చేర్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అటు మండల ఎన్నికల అధికారి నుంచి జాతీయ ఎన్నికల కమిషనర్ వరకు టిడిపి చంద్రగిరి ఇంచార్జి వులవర్తి నానితోపాటు జనసేన ఇంచార్జ్ మనోహర్ కూడా పలుమార్లు ఫిర్యాదు చేశారు.

# నేటి నుంచి ఏపీలో పెన్షన్ పెంపు అమలు



అమరావతి : పెన్షన్ దారులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త ఏడాది తొలిరోజు నుంచే ఏపీలో పెంచిన పెన్షన్ ను అందించనున్నారు. జనవరి 1 నుంచి పెరిగిన పెన్షన్.. రూ.3 వేలు అందజేయనున్నారు. ఇప్పటివరకూ రూ.2,750 అందిస్తుండగా, కొత్త ఏడాది నుంచి పింఛన్ మొత్తం రూ.3 వేలు చేసింది ఏపీ ప్రభుత్వం. వైఎస్సార్ పెన్షన్ కానుక పేరిట ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని వృ ఎద్ధులు, వికలాంగులు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలకు, వితంతువులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పింఛన్ అందిస్తోంది.
2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.1000గా ఉన్న పింఛన్ మొత్తాన్ని సీఎం జగన్ మొదట రూ.2,250కు పెంచారు. ఆపై దశలవారీగా పెంచుతామని హామీ ఇచ్చినట్లుగానే.. 2022లో రూ.2,500 చేశారు. 2023 జనవరి 1 నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.2,750కు పెంచారు. 1 జనవరి 2024 నుంచి పెంచిన పింఛన్ రూ.3 వేలలు వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు అందించనున్నారు.

**ఇకపై ప్రతినెలా రూ.3,000 పెన్షన్..**

ఏపీలో 1 జనవరి, 2024 నుంచి 8 రోజులపాటు పెన్షన్ల పెంపు ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు జనవరి 1 నుంచి 8వ తారీఖు వరకు ఈ ఉత్సవాల్లో పాల్గోనున్నారు. జనవరి 3న కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి గ్రౌండ్స్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సీఎం జగన్.. పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయనున్నారు. దాంతోపాటు కొత్తగా అర్హులైన 1,17,161 మందికి పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది ఏపీ సర్కార్.
దేశంలోనే అత్యధికంగా 66.34 లక్షల మందికి నెలకు రూ.3,000 చొప్పున పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఏపీ ప్రభుత్వం అని అధికారులు చెబుతున్నారు. గ్రామ/వార్డు వాలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీ ప్రొద్దున్నే లబ్ధిదారుల గడప వద్దనే పెన్షన్లు అందజేస్తున్నారు. తాజా పెన్షన్ పెంపుతో ఏటా రాష్ట్ర ప్రభుత్వంపై రూ.23,556 కోట్ల భారం పడనుంది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకూ పెన్షన్ రూపంలో రూ.83,526 కోట్లను లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరింది.
ఎవరికైనా పెన్షన్ అందకపోతే జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని అధికారులు సూచించారు. టీడీపీ హయాంలో 39 లక్షల మందికి పెన్షన్ ప్రయోజనం చేకూరగా, గత అయిదేళ్లలో పెరిగిన కొత్త వారితో కలిపితే పింఛన్ లబ్ధిదారుల సంఖ్య 66.34 లక్షలకు చేరింది. గడిచిన 55 నెలల్లో వైసీపీ ప్రభుత్వం కొత్తగా 29,51,760 (29 లక్షల 51 వేల 7 వందల అరవై) పెన్షన్లు మంజూరు చేసింది.

**ఇకపై ప్రతినెలా రూ. వేలకు పెన్షన్.**

- 2014-19లో గత పాలనలో పెన్షన్ రూ.1000
- జులై 2019 నుంచి పెన్షన్ను రూ.2,250లకు పెంపు.
- జనవరి 2022న రూ.2,500కు పెన్షన్ పెంపు.
- జనవరి 2023న రూ. 2,750కు పెంపు.
- జనవరి 2024న రూ.3వేలకు పెంపు.
- పెన్షన్లపై నెలవారీ సగటు వ్యయం రూ.400 కోట్ల నుంచి రూ.1968 కోట్లకు పెంపు.
- 2014-19 మధ్య గత ప్రభుత్వంలో నెలకు పెన్షన్లపై సగటున వ్యయం రూ.400కోట్లు.
- జులై 2019 నుంచి నెలకు పెన్షన్లపై సగటు వ్యయం రూ.1384 కోట్లు.
- జనవరి 2022 నుంచి నెలకు పెన్షన్లపై సగటు వ్యయం రూ.1570 కోట్లు.
- జనవరి 2023 నుంచి నెలకు పెన్షన్లపై సగటు వ్యయం రూ.1,776 కోట్లు.
- జనవరి 2024 నుంచి నెలకు పెన్షన్లపై సగటు వ్యయం రూ.1968 కోట్లు.

**ఏపీలో పింఛన్ పొందేందుకు వీరే అర్హులు**

రాష్ట్రంలో 60 ఏళ్లు నిండిన వారికి వృాఎద్ధాప్య పెన్షన్ పొందవచ్చు
50 ఏళ్లు పైబడి, కల్లు గీత సంఘాల్లో సభ్యుడిగా లేదా టీపీటీ స్కీమ్ కింద కల్లుగీత కార్మికుడై ఉన్న వారు పెన్షన్ కు అర్హులు.
18 ఏళ్లు పైబడి భర్త మరణించిన స్త్రీలు వితంత పెన్షన్ కు అర్హులు, అలాగే 40 శాతం వైకల్యం కలిగి ఉన్న వారు వికలాంగ పెన్షన్ కు అర్హులు.
50 ఏళ్ల వయస్సు ఉన్న మత్స్యకారులు పెన్షన్ కు అర్హులు, అలాగే సాంప్రదాయంగా చెప్పులు కుట్టే వృాఎత్తిలో ఉన్న వారికి 40 ఏళ్లు నిండితే పెన్షన్ పొందేందుకు అర్హులు.
భర్త నుంచి విడాకులు తీసుకున్న మహిళలు ఏడాది తర్వాత పెన్షన్ పొందేందుకు అర్హులవుతారు. అలాగే, అవివాహితులుగా ఉండి 30 ఏళ్లు నిండిన గ్రామీణ మహిళలు, 35 ఏళ్లు నిండిన పట్టణ మహిళలు పెన్షన్ కు అర్హులు.
ట్రాన్స్ జెండర్లకు 18 ఏళ్ల వయస్సు ఉంటే వారు పెన్షన్ కు అర్హులు
కిడ్నీ డయాలసిస్ పేషెంట్లు సైతం పెన్షన్ కు అర్హులు. వీరికి వయో పరిమితి లేదు. పెన్షన్లకు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు గ్రామ, వార్డు సచివాలయంలో సంప్రదించి అప్లై చేసుకోవాలి.

# కొత్త లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తి

- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- ఏపీ ప్రజలకు ప్రముఖుల కొత్త ఏడాది శుభాకాంక్షలు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రజలకు హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది రాష్ట్ర ప్రజలకు ఉల్లాసం, సంతోషం, శాంతి, శ్రేయస్సును అందించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురుచూడటానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, కొత్త లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

# కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదాం

**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**

తెలుగు ప్రజలకు కొత్త ఏడాది శుభాకాంక్షలు. కొత్త ఆశలతో, సంకల్పంతో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదాం. కొత్త ఏడాదిలో హింసకు, అవినీతికి, అశాంతికి తావులేని పరిస్థితి రావాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**నవ వసంతంపై జన సంతకం చేద్దాం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**

నవ వసంతంపై జన సంతకం చేద్దాం.. నవశకం వైపు నడుద్దాం. కొత్త ఏడాది అందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు నిండాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు.

**కలలు సాకారం కావాలి : హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృాఎష్ణ**

తెలుగు ప్రజలకు కొత్త ఏడాది శుభాకాంక్షలు. కొత్త ఏడాదిలో అందరికి సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలి. వారి కలలు సాకారం కావాలని కోరుకుంటున్నానని హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృాఎష్ణ అన్నారు.

**ప్రజల నిర్ణయం రాష్ట్రానికి మేలు మలుపు కావాలి : జనసేన అధినేత పవన్ కల్యాణ్**

ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024 కొత్త ఉత్సాహం, సుఖసంతోషాలు అందించాలి. గత అనుభవాలతో కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి. కొత్త ఏడాదిలో ప్రజల నిర్ణయం రాష్ట్రానికి మేలు మలువు కావాలి. ప్రజా నిర్ణయం రాష్ట్రాభివృాఎద్ధి, శాంతిభద్రతలపై ప్రభావం చూపిస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత మేలు జరగాలి : పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు

**నూతన సంవత్సరంలో ప్రజలకు, రాష్ట్రానికి మరింత మేలు జరగాలని పీసీసీ అధ్యక్షులు**

గిడుగు రుదర్రాజు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, ఆనందాలు వెల్లి విరిసేలా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృాఎద్ధి చెందేలా భగవంతుని అనుగ్రహం కలగాలని పీసీసీ అధ్యక్షులు అన్నారు.

## వైఎస్సార్సీపీ యూఎస్ఏ సోషల్ మీడియా కమిటీ నియామకం



అమరావతి: వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ యూఎస్ఏ సోషల్ మీడియా కమిటీని నియమించారు. ఈ సోషల్ మీడియా కమిటీకి కన్వీనర్గా గంగిరెడ్డిగారి రోహిత్ని నియమించారు. ఆదిత్య పల్లేటి, కిరణ్కుమార్ చిల్లా, బంక తేజ యాదవ్, మైలం సురేష్లను కో-కన్వీనర్లుగా నియమించారు. త్వరలో పలు దేశాల్లో సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉన్న వాళ్ళను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేయబోతుంది. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలు దేశాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులను గుర్తించి పార్టీని మరింత బలోపేతం చేయడానికి సిద్దమవుతున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సోషల్ మీడియా విభాగం చురుగ్గా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా పలు దేశాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చురుగ్గా కనిపిస్తుంది. ఈ మధ్యనే సోషల్ మీడియా కో- ఆర్డినేటర్గా బాధ్యతలు స్వీకరించిన సజ్జల భార్గవ్ రెడ్డి పలు దేశాల్లో గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమాలను నిర్వహించి సోషల్ మీడియా కార్యకర్తలను ఉత్తేజపరుస్తున్నారు.

# ఏపీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్..

- ఏ పార్టీ అధినేతా తగ్గట్లేదుగా
- వై నాట్ 175 అనే నినాదంతో వైసిపి
- వై నాట్ పులివెందుల అని టీడీపీ కౌంటర్
- ప్రత్యేక హెూదా సహా ఏపీకి హక్కుగా జెడీ కొత్త పార్టీ
- మరిన్ని కొత్త పార్టీలు కూడా పోటీకి సై



అమరావతి, కొత్త సంవత్సరంలో ఏపీ రాజకీయం మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో ప్రధాన పార్టీలతో పాటు కొత్త పార్టీలు కూడా ఎన్నికలపై ఫోకస్ పెంచాయి. రాబోయే మూడు నెలల్లోనే ఏపీ రాజకీయాల్లో అనూహ్య మార్పులు జరుగుతాయని నేతలు ప్రకటనలు చేస్తున్నారు. వై నాట్ 175 అనే నినాదంతో ఏపీలోని మొత్తం 175 స్థానాలు గెలుచుకుంటామని అధికార వైసీపీ ధీమా వ్యక్తం చేస్తుంటే.. వై నాట్ వులివెందుల అని టీడీపీ కౌంటర్ ఇచ్చింది. టీడీపీ, జనసేన కూటమితో వైసీపీని ఓడిస్తామని చంద్రబాబు అండ్ టీమ్ ప్రకటనలు చేస్తుంటే.. వైసీపీ నుంచి రియాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంది. టీడీపీ సొంతంగా 175 స్థానాలకు పోటీ చేస్తుందా అని వైసీపీ సీనియర్ నేత, ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ కామెంట్ చేశారు.ప్రత్యేక హోదా సహా ఏపీకి హక్కుగా దక్కాల్సిన విభజన హామీలను సాధిస్తామంటూ కొత్త పార్టీతో ముందుకొచ్చారు మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ. జై భారత్ నేషనల్ పార్టీ అనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన ఆయన.. 175 అసెంబ్లీ స్థానాలు, 21 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల దగ్గరపడుతున్న కొద్దీ పొలిటికల్ హీట్ మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఏపీలో సత్తా చాటుతామని ప్రకటనలు చేస్తుండటంతో.. రాబోయే కాలంలో రాజకీయం మరింత రసవత్తరంగా మారొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## అనాథ శరణాలయాన్ని సందర్శించిన

# పవన్ కళ్యాణ్ సతీమణి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సతీమణి అనా కొణిదెల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ నారపల్లి ప్రాంతంలోని ఫ్రెండ్స్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థకి చెందిన అనాథ శరణాలయాన్ని సందర్శించారు. అక్కడి అనాథ బాలబాలికలతో ముచ్చటించి కేక్ కట్ చేశారు. వారి చదు వుల గురించి తెలుసుకున్నారు. అయిదుగురు బాలికల చదువులకు స్కూల్ ఫీజులు చెల్లిం చాల్సిన అవసరం ఉందని తెలుసుకు ని ఆ మొత్తాన్ని అనా కొణిదెల అందించారు. అలాగే శరణాలయానికి కావలసిన నిత్యావసర సరకులు, బాలలకు అవసరమైన సామగ్రిని అందించారు.

## జనవరి 2న సర్వదర్శనం

# టోకెన్ల జారీ పునఃప్రారంభం



తిరుపతి: తిరుమల శ్రీవారి సర్వదర్శనం టోకెన్ల జారీని జనవరి 2న వునఃప్రారంభించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) వెల్లడించింది. తిరుపతిలోని కౌంటర్లలో టోకెన్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. డిసెంబర్ 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన సర్వదర్శనం టోకెన్లను ఇదివరకే జారీ చేశారు. ఇప్పుడు సాధారణ సర్వదర్శన టోకెన్లను జనవరి 2వ తేదీ ఉదయం 4 గంటల నుంచి జారీ చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి దర్శన స్లాట్లు కూడా ప్రారంభమవుతాయి.

# అరేబియాలో అలజడి వేళ

- యుద్ధనౌకలను మోహరించిన భారత్
- ఇప్పటికే వాణిజ్య నౌకలపై పెరిగిన దాడులు
- సముద్రంలో నిఘాను మరింత పెంచిన భారత్ పేనలు



న్యూఢిల్లీ: అరేబియా సముద్రంలో వాణిజ్య నౌకలపై ఇటీవల దాడులు పెరిగిన విషయం తెలిసిందే. భారత్కు వస్తోన్న వాణిజ్య నౌకలపైనా ఇవి జరిగాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన భారత నౌకాదళం సముద్రంలో నిఘాను మరింత పెంచింది. దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు యుద్ధనౌకలను మోహరించడంతోపాటు ఇతర వ్యవస్థలను సంసిద్ధం చేసింది.
ఎర్ర సముద్రం, ఏడెన్ సింధుశాఖ, మధ్య/ఉత్తర అరేబియా సముద్రంలో కొన్ని వారాలుగా వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతున్నాయి. ఎంవీ రూయెన్, ఎంవీ కెమ్ ప్లూటోలపై జరిగిన దాడులు భారత్ ఈఈజీ (ఎక్స్క్లూజివ్ ఎకనామిక్ జోన్)ని సమీపిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఇటువంటి దాడులను దీటుగా తిప్పికొట్టేందుకు సముద్ర నిఘాను గణనీయంగా పెంచాం. ఏవైనా నౌకలపై దాడులు జరిగితే వాటికి సహాయం చేసేందుకు యుద్ధనౌకలను మోహరించడంతోపాటు ఇతర వ్యవస్థలను సిద్ధం చేశాం. వీటితోపాటు వైమానిక నిఘా, మానవరహిత విమానాలతో పర్యవేక్షణ కొనసాగుతోంది అని భారత నౌకాదళం ఓ ప్రకటనలో పేర్కొంది.
ఇదిలాఉంటే, ఇటీవలి కాలంలో ఎర్ర సముద్రంలో అనేక దేశాలకు చెందిన రవాణా నౌకలపై హౌతీలు డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్నట్లు అమెరికా రక్షణ శాఖ పేర్కొంది. గడచిన నాలుగు వారాల్లో 15 రవాణా నౌకలపై దాడులకు తెగబడినట్లు సమాచారం. వాటిలో సౌదీ అరేబియా నుంచి భారత్కు ముడి చమురును తీసుకొస్తున్న నౌక కూడా ఉంది. ఎంవీ కెమ్ ప్లూటో అనే వాణిజ్య నౌకపై జరిగిన డ్రోన్ దాడితో రసాయన పదార్థాలున్న ట్యాంకర్ పేలి అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో నౌక పాక్షికంగా దెబ్బతినగా.. 20 మంది భారతీయులతోపాటు మొత్తం 21 మంది నౌకా సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

## సబర్బన్ ట్రైన్ బస్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : సబర్బన్ ట్రైన్ బస్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ మల్కాజ్గిరి 1974-204 గోల్డెన్ జూబిలీ ఇయర్ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను సౌత్ సెంట్రల్ రైల్వే, డివిజినల్ రైల్వే మేనేజర్ హైదరాబాద్ డివిజన్ లోకేష్ విష్ణోయ్ ఆవిష్కరించారు. డివిజినల్ రైల్వే మేనేజర్ కు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలువుతూ సంఘం అధ్యక్షులు ఏ వి స్వామి, ప్రధాన కార్యదర్శి, డి ఆర్ యూసి సి మెంబర్, నూర్, వైశంకర్ రావు శాలువాతో సత్కరించారు.

# విదేశీయులతోనూ లొట్టలేయిస్తున్న మన బాస్మతి

- బిర్యానీ స్పెషల్ గా బాస్మతి బియ్యానికి విపరీతమైన క్రేజ్
- ప్రత్యేకమైన పరిమళంతో, పొడవుగా ఉండే బియ్యం
- భారత్ నుంచి విదేశాలకు పెరిగిన బాస్మతి బియ్యం ఎగుమతులు
- ఈ ఏడాది నవంబరు వరకు 300 కోట్ల డాలర్ల మేర ఎగుమతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బాస్మతి బియ్యంతో చేసిన దమ్ బిర్యానీ రుచి చూస్తే ఎవరైనా వాహ్ అనాల్సిందే. ఒక్కొక్క గింజ అంగుళం పొడవున ఉండే ఈ బాస్మతి తన పరిమళంతో బిర్యానీకి సిసలైన ఫ్లేవర్ అందిస్తుంది. భారత్ లో అధికంగా పండే బాస్మతి బియ్యం ప్రపంచ దేశాలకు కూడా ఎగుమతి అవుతోంది.
ఇటీవల కాలంలో విదేశాల నుంచి బాస్మతి బియ్యం కోసం విపరీతమైన గిరాకీ ఏర్పడిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. బాస్మతి బియ్యం ప్రొక్యూర్ మెంట్ కూడా 15 శాతం పెరిగిందని వ్యాపారులు అంటున్నారు. మన బాస్మతి బియ్యం రుచికి ప్రపంచ దేశాలు ఏ రేంజ్ లో ఫిదా అయ్యాయో దీన్ని బట్టే చెప్పవచ్చు. ఇప్పటికే బాస్మతి బియ్యం ధర 30 శాతం పెరగ్గా, అది తర్వాతి సీజన్ కు కూడా కొనసాగే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. భారత్ నుంచి అధికంగా బాస్మతి బియ్యాన్ని దిగుమతి చేసుకునే దేశాల్లో మధ్య ప్రాచ్య దేశాలు, గల్ఫ్ దేశాలు, యూరప్ దేశాలు, అమెరికా ముందు వరుసలో నిలుస్తాయి. 2023లో చూస్తే... ఈ నవంబరు వరకు 300 కోట్ల డాలర్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతులు జరిగాయి. 2024లో ఈ ఎగుమతులు మరింత పెరగనున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సీఎం జగన్తో నాకు విభేదాలా...?



గనుల శాఖ, విద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవహారాల్లో తనకు సీఎం జగన్ తో విభేదాలు ఉన్నట్టు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వెల్లడించారు. ఆ మేరకు ఎల్లో మీడియాలో అభూత కల్పనలు రాస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ అలాంటి విభేదాలే ఉంటే తాను రాజకీయాల్లో ఉండే పరిస్థితి లేదని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ఒక ప్రాంతీయ పార్టీకి అధినేత. ఆయనతో విభేదాలు వస్తే పార్టీ నుంచి బయటికి వచ్చేయాలి. అందుకే నన్ను పార్టీ నుంచి బయటికి వచ్చేలా చేయడానికే ఈ విధంగా రాస్తున్నారు. నేను సీఎంతో సఖ్యంగా ఉంటే వాళ్ల ప్రయోజనాలు నెరవేరవు. అందుకే ఈ తప్పుడు రాతలకు పాల్పడుతున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నదే వాళ్ల దురాలోచన. పద్మా జనార్దన్ రెడ్డిని తీసేయాలంటూ నేను చెప్పినట్టు ఇవాళ వార్త రాశారు. ఇలాంటి వార్తలు బాధాకరం. నేను అలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

# రైతులకు జనవరి 5 లోపు కౌలు చెల్లించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అమరావతి రాజధాని రైతులకు జనవరి 5వ తేదీ లోవు కౌలు చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృాఎష్ణ తెలిపారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కె.నారాయణ, కె. రామకృాఎష్ణ, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృాఎష్ణ మాట్లాడుతూ జనవరి 4వ తేదీన భూరక్ష పథకం పాస్ వుస్తకాల ప్రతులను దగ్ధం చేస్తామని చెప్పారు. జనవరి 3వ తేదీన అంగన్వాడీ మహిళలు చేపట్టిన కలెక్టరేట్ల ముట్టడిలో మద్దుతగా పాల్గొంటామని తెలిపారు. దారి మళ్లించిన నిధులను పంచాయతీలకు అప్పగించాలన్నారు. అక్రమంగా చేసుకున్న బై జ్యూస్ ఒప్పందాలు పూర్తిగా రద్దు చేసుకోవాలని చెప్పారు. జగన్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాల పైనా, కార్మికుల సమస్యలపైనా సీపీఐ పోరాటాలను కొనసాగిస్తుందని రామకృాఎష్ణ పేర్కొన్నారు.



# కోటి ఆశలతో వచ్చేసిన

# కొత్త వత్సరం

2023కి వీడ్కోలు చెప్పేసి కొత్త ఏడాది 2024కి స్వాగతం పలికారంతా... అందరూ ఎంతో ఉత్కంఠగా కొత్త వత్సర వేడుకలను ఎంతో ఉత్సాహంతో సెలబ్రెట్ చేసుకున్నారు. ఈ ఏడాది అంతా మంచే జరిగేలా ఏం చేయాలి అనే ప్రణాళికలని కూడా రచించుకుని పార్టీలలో పాల్గొన్నారు. ఎలాంటి చేదు అనుభవాలు, బాధలు, కన్నీళ్లు చవిచూసినా ఈ ఏడాది అంతా బాగుంటుంది అనే నమ్మకంతో ఆశావాహ దృక్పథంతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనేక దేశాల ప్రజలు కూడా న్యూ ఇయర్‌కి ముందుగా స్వాగతం పలికారు టైమింగ్స్ ప్రకారం ఏయే దేశాల్లో ముందుగా వేడుకలు జరిపోయాయి. ఈ విశేషాల గురించి తెలుసుకుందామా!.

కొత్త సంవత్సర వేడుకలకు హైదరాబాద్ ముస్తాబైంది. నూతన ఏడాదికి ఘనస్వాగతం పలికేందుకు యువత ఉత్సాహంగా సిద్ధమైంది. న్యూ ఇయర్ దృష్ట్యా హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో ఫ్లైఓవర్లు, పలు రోడ్డు మార్గాలను మూసివేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై రాత్రి 10 గంటల తర్వాత వాహనాలను అనుమతించరు. యువత ఎక్కువగా ట్యాంక్ బండ్ వద్ద వేడుకలు చేసుకోవడానికి వస్తారు. హుస్సేన్‌సాగర్ పరిసరాల్లోనూ వాహనాలు దారి మళ్లించనున్నారు. డ్రంకన్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ నడిపే వాహనాలు, ట్రిపుల్ రైడింగ్, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలను అరికట్టడానికి విస్తృత తనిఖీలు చేయనున్నారు.

విద్యుత్ వెలుగులు.. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ కొత్త సంవత్సరం ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యావత్ దేశం.. కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికింది. బాణసంచా వెలుగుల్లో పలు నగరాలు శోభాయమానంగా మెరిసిపోయాయి. ఢిల్లీ, ముంబయి, కోల్కతా,హైదరాబాద్ తదితర మెట్రోపాలిటన్ నగరాలు విద్యుద్దీప కాంతుల్లో దగదగలాడాయి. గత ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పారు. కేకులు కోస్తూ వేడుకలు చేసుకున్నారు

### చివరిగా జరుపుకునే దేశాలు..



జనావాసాలు లేని హౌలాండ్, బేకర్ దీవులలో అయితే భారత కాలమానం ప్రకారం జనవరి 1, సాయంత్రం 5.30 నిమిషాలకు ప్రారంభమవుతాయి. ఇక్కడే చివరిగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. అంతేగాదు భారత్లో జరిగిన తర్వాత నాలుగున్నర గంటలకు సుమారు 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాది 2024కి స్వాగతం చెబుతాయి. వాటిలో నార్వే, ఫ్రాన్స్, ఇటలీ, ఐరోపా దేశాల తోపాటు కాంగో అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు కూడా ఉన్నాయి. భారత్ తర్వాత 5.30 గంటలకు ఇంగ్లండ్లో న్యూఇయర్ మొదలవుతుంది. అలాగే అమెరికాలో భారత కాలమానం ప్రకారం జనవరి1 ఉదయం స్వాగతం పలుకుతుంది. కాగా, భారతదేశంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునే సమయానికే శ్రీలంక వాసులు కూడా వేడుకలు జరుకోవడం విశేషం.

### ఒకటే జోష్.

జనవరి 1 వస్తున్నదంటే అత్యధిక దేశాల్లో ఒకటే జోష్. డిసెంబర్ 31 రాత్రి ఎటు చూసినా సందడే. అర్ధరాత్రి దాటిన వెంటనే కేరింతలతో నగరాలన్నీ హోరెత్తిపోతాయి. పరసర్పం శుభాకాంక్షలు చెప్పుకుంటూ ప్రజలంతా ఆనందోత్సాహాల్లో మునిగిపోతారు. కొత్త ఏడాదిని స్వాగతిస్తూ చేపట్టే సంబురాలు అంబరాన్ని చుంబిస్తాయి. న్యూ ఇయర్లో అంతా మంచే జరగాలని కోరుకుంటుంటారు.పాత ఏడాదిలో ఎదురైన చేదు అనుభవాలు, చెడు స్మృతులకు స్వస్తి పలుకుతూ.. నూతన ఏడాదికి ఆహ్వానం పలుకుతుంటారు. చిన్న, పెద్ద తేడా లేకుండా సన్నిహితులతో కలిసి న్యూ ఇయర్కు గ్రాండ్ వెల్కమ్ చెబుతుంటారు. మరి కేలండర్లో 12 నెలలు, 365 రోజులు ఉండగా జనవరి ఒకటవ తేదీనే ఎందుకీ వేడుకలు జరుపుకుంటారు? దాని వెనుక ఉన్నఆసక్తికర విశేషాలేమిటో తెలుసుకుందామా?క్రీస్తుపూర్వం 2 వేల నుంచి అంటే.. 4 వేల ఏళ్ల క్రితమే నూతన సంవత్సరం నిర్వహించుకున్న దాఖలాలున్నాయి.

అప్పట్లో జనవరి నెల అనేదే లేదు. ఏటా మార్చి నెలలో వసంత కాలం ఆరంభమైన నాటి నుంచే కొత్త ఏడాదిగా పరిగణించేవారు. రోమ్ కేలండర్లో పది నెలలే ఉండేవి. మార్చి తొలి నెలగా ఉండటంతో అప్పట్లో మార్చి ఒకటినే కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు.

క్రీస్తుపూర్వం 700లో రోమ్ రెండో చక్రవర్తి నుమా పొంటియస్.. అప్పటికే ఉన్న రోమ్ కేలండర్కు జనవరి, ఫిబ్రవరి నెలలను జత చేశారు. 12 నెలల కేలండర్ను రూపొందించారు. జనవరి 1ని ప్రాతిపదికగా చేసుకుని అధికారులు, ప్రజాప్రతినిధుల పదవీ కాలాన్ని లెక్కించేవారు. అయితే నూతన సంవత్సరం వేడుకలను మాత్రం మార్చి ఒకటవ తేదీనే నిర్వహించేవారు.

క్రీస్తుపూర్వం 153వ సంవత్సరంలో తొలిసారిగా జనవరి 1న న్యూఇయర్ వేడుకలను



నిర్వహించుకున్నారు రోమన్లు. అయితే కొత్త ఏడాదిని ఎప్పుడు ప్రారంభించాలన్న ప్రశ్న ఉదయించింది. సూర్యచంద్రుల గమనంతో అప్పటి కేలండర్ తేదీలు సరితూగకపోవడంతో జూలియస్ సీజర్ ఆ లెక్కలను సరిచేశారు. క్రీ.పూ.45లో జూలియన్ కేలండర్ను ప్రవేశపెట్టారు. అయితే ఈ కేలండర్ను రూపొందించాక.. సంవత్సరం మొదలుపెట్టాల్సి రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు ముఖ్యమైన దేవత జనస్ పేరు మీదుగా జనవరిని సీజర్ ఎంచుకున్నాడు. రోమన్లు జనస్ను గాడ్ ఆఫ్ బిగినింగ్గా భావిస్తారు. అందుకే కొత్త ఏడాది ప్రారంభానికి జనవరి నెలను ఎంచుకున్నారు.ఆ తర్వాత రోమన్ల సామ్రాజ్య విస్తరణతో పాటే ఆ కేలండర్ కూడా మిగిలిన దేశాలకు వ్యాప్తి చెందింది. క్రీస్తుశకం వచ్చాక యూరప్లో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. 5వ శతాబ్దంతో రోమన్ల సామ్రాజ్యం అంతరించింది. క్రీ.శ.567 నుంచి క్రైస్తవ ప్రభావం పెరిగింది. జనవరి 1ని అన్యమత సంప్రదాయంగా క్రైస్తవులు భావించారు.దాంతో మార్చి 25న కొత్త ఏడాదిగా జరపాలని క్రైస్తవ దేశాలన్నీ నిర్ణయించాయి. ఎందుకంటే మేరీకి దేవదూత గాబ్రియల్ కనిపించిన తేదీగా దీనికి గుర్తింపు ఉంది. ఏసుక్రీస్తు క్రిస్మస్ రోజున జన్మించినప్పటికీ.. నూతన అవతారానికి జన్మనివ్వబోతున్నట్టు సందేశం అందింది మాత్రం మార్చి 25నే అని వారు భావించారు. చాలా కాలం పాటు క్రైస్తవులు మార్చి 25నే నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అయితే జూలియన్ కేలండర్లో లోపాలు ఎన్నింటినో పోప్ గ్రెగరీ–13 గుర్తించారు. మార్పుచేర్పులు చేసి 1582లో గ్రెగోరియన్ కేలండర్కు రూపకల్పన చేశారు. అది ఆమోదయోగ్యంగా ఉండటంతో ప్రపంచ దేశాలన్నీ దానినే అనుసరించాయి. ఆ కేలండర్ ప్రకారం జనవరి ఒకటవ తేదీనే నూతన సంవత్సర వేడుకలు ఆరంభించడం మొదలుపెట్టాయి.



కానీ ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఇంగ్లండ్ దేశస్తులు మాత్రం 1752 వరకు మార్చి 25నే కొత్త ఏడాదిని జరుపుకున్నారు. కాలక్రమంలో ప్రపంచ దేశాలు, బ్రిటన్ మధ్య తేదీల్లో తేడాలు రావడం, వాణిజ్యపరంగా ఇబ్బందులు ఎదురు కావడంతో 1752లో బ్రిటన్ సామ్రాజ్యం కూడా గ్రెగోరియన్ కేలండర్ను పార్లమెంట్ చట్టం ద్వారా అమల్లోకి తెచ్చింది. ఇప్పుడు చాలా దేశాలు గ్రెగోరియన్ కేలండర్ను అనుసరిస్తున్నాయి. దాని ప్రకారమే జనవరి 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటున్నారు.

### ముందుగా సెలబ్రేట్ చేసుకునే దేశాలు..

అందరికి న్యూ ఇయర్ ఒకే రోజు మొదలైనప్పటికీ కొన్ని దేశాల్లో మాత్రం జస్ట్ కొన్ని గంటల తేడాతో ముందుగా జరిగిపోతాయి. ప్రపంచదేశాల్లో కాలమానాల ప్రకారం కాస్త అటు ఇటుగా ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. అలాంటి దేశాలు ఏవంటే..

పసిఫిక్ దీవులైన టోంగా, సమోవా, కిరిబాటి, న్యూజిలాండ్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటలుకే వేడుకలు ప్రారంభమవుతాయి. ఇక న్యూజిలాండ్లో మాత్రం ఈ రోజు సాయంత్రం నుంచే న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభమైపోతాయి. ఇదే సమయాలనికి దక్షిణ కొరియా, ఉత్తర కొరియా దేశాలు కొత్త సంవత్సరంలోకి అడుగు పెడతాయి. ఇక భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ల మనకంటే 30 నిమిషాల ముందు కొత్త ఏడాదిలోకి అడుగుపెడతాయి.

### వేడుకలలో నిబంధనలు



1 మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు. కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు. పట్టుబడితే కేసులు నమోదు చేస్తారు.

2.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదు.

3.మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేస్తారు.

4 అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు. అది మీ ప్రాణాలకే ప్రమాదం.

5.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు.

6.రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదు.

7.డీజేలు నిషేధం, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

8.రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

9. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధం. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

10.పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు, సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుతూ..ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా ఎస్పీ, గ్రా నాగేంద్ర చారి, సిఐలు ఉపేందర్, కరుణాకర్ లు కోరారు.





## కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడనున్న డేవిడ్ వార్నర్..

సిడ్నీ వేదికగా పాకిస్థాన్తో జరగనున్న మూడో టెస్టు కోసం 13 మంది సభ్యులతో కూడిన జట్టును ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ మ్యాచ్ కోసం కంగారూ జట్టు తన జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. డేవిడ్ వార్నర్కి ఇదే చివరి టెస్ట్ మ్యాచ్ అని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు.మెల్బోర్న్లో జరిగిన టెస్ట్ మ్యాచ్లో ఆస్ట్రేలియా 79 పరుగుల తేడాతో పాకిస్థాన్ను ఓడించింది. 317 పరుగుల లక్ష్యాన్ని నాలుగో రోజు ఆటలో ఛేదించిన పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్ 237 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్లో అన్ని వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్లో 54 పరుగుల ఆధిక్యం ఆధారంగా 300 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, పాక్ జట్టు ఈ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.డేవిడ్ వార్నర్కి ఇదే చివరి టెస్టు మ్యాచ్..ఇప్పుడు సిరీస్లోని మూడో, చివరి మ్యాచ్ సిడ్నీలో జరగనుంది. డేవిడ్ వార్నర్ టెస్ట్ కెరీర్లో ఇదే చివరి మ్యాచ్. చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ ఒక ప్రకటన విడుదల చేశారు.మెల్బోర్న్లో ఆడిన జట్టునే కొనసాగించారు. సిడ్నీలో కూడా విజయం సాధించి క్లీన్ స్వీప్ చేయాలనుకుంటున్నాం. డేవిడ్ వార్నర్ తన సొంత మైదానంలో తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడనున్నాడు. మేం అతని చివరి మ్యాచ్ను జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపాడు.ఈ మూడు మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో ఆస్ట్రేలియా 2-0 ఆధిక్యంలో ఉంది. కంగారూ జట్టు పెర్త్, మెల్బోర్న్ రెండింటిలోనూ పాకిస్తాన్ను ఓడించింది. ఇప్పుడు వారి దృష్టి మూడవ టెస్ట్ మ్యాచ్పై ఉంది. అతను విజయంతో జట్టు ఓపెనింగ్ బ్యాట్స్మెన్ డేవిడ్ వార్నర్కు వీడ్కోలు చెప్పాలనుకుంటున్నాడు."

### స్టోయినిస్ ఊచకోత..

# న్యూ ఇయర్‌కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పిన మెల్‌బోర్న్





బిగ్బాష్ లీగ్ 2023లో భాగంగా అడిలైడ్ స్ట్రయికర్స్తో డిసెంబర్ 31 న జరిగిన మ్యాచ్లో మెల్బోర్న్ స్టార్స్ అద్భుత విజయం సాధించింది. ఆస్ట్రేలియా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ మెల్బోర్న్ స్టార్స్ సూపర్ విక్టరీ సాధించారు. స్టోయినిస్ ఊచకోతతో (19 బంతుల్లో 55 నాటౌట్; 6 ఫోర్లు, 4 సిక్సర్లు) మెల్బోర్న్ న్యూ ఇయర్కు గ్రాండ్గా వెల్కమ్ చెప్పింది. స్టోయినిస్ విధ్వంసం ధాటికి అడిలైడ్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యం చిన్నబోయింది.

క్రిస్ లిన్ విధ్వంసం..

ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన అడిలైడ్.. క్రిస్ లిన్ (42 బంతుల్లో 83 నాటౌట్; 10 ఫోర్లు, 4 సిక్సర్లు), మాథ్యూ షార్ట్ (32 బంతుల్లో 56; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. మెల్బోర్న్ కెప్టెన్ మ్యాక్స్వెల్ 2 వికెట్లతో రాణించాడు. పోటాపోటీగా విరుచుకుపడిన లారెన్స్, వెబ్బర్, స్టోయినిస్.. 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మెల్బోర్న్.. డేనియల్ లారెన్స్ (26 బంతుల్లో 50; 6 ఫోర్లు, 2 సిక్సర్లు), వెబ్బర్ (48 బంతుల్లో 66 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్సర్లు), మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మ్యాక్స్వెల్ (17 బంతుల్లో 28; 5 ఫోర్లు) పోటాపోటీగా రాణించడంతో 19 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. అడిలైడ్ బౌలర్లలో కెమారూన్ బాయ్స్ (4-0-15-1) ఒక్కడే పొదుపుగా బౌలింగ్ చేసి వికెట్ తీశాడు.

# వామ్మో.. ఇదేం కొట్టుడు సామీ..



### 8 సిక్సులు, 11 ఫోర్లు.. 27 బంతుల్లో 362 స్ట్రైక్‌రేట్‌తో ఆగమాగం చేసిండుగా..

టి20లో 183 పరుగుల స్కోరు చాలా మంచి స్కోర్గా చెబుతుంటారు. అయితే, ఒక జట్టు 10 ఓవర్ల మ్యాచ్లో ఈ స్కోరు చేసింది. ఈ మ్యాచ్లో ఓ బ్యాట్స్మెన్ బీభత్సమైన ఇన్నింగ్స్ ఆడడంతో ప్రత్యర్థులే కాదు ప్రేక్షకులు కూడా ఉలిక్కిపడ్డారు. ఈ బ్యాట్స్మెన్ క్రీజులోకి రాగానే బౌలర్ల భరతం పట్టడం మొదలుపెట్టాడు. కేవలం 12 బంతుల్లో అతను చేసిన రచ్చ చూస్తే వణికిపోవాల్సిందే.

ప్రస్తుతం అబుదాబిలో డి10 పేరుతో లీగ్ జరుగుతోంది. ఒక్కో ఇన్నింగ్స్కు 10 ఓవర్ల ఈ లీగ్లో భారీగా పరుగులు వస్తున్నాయి. 10 ఓవర్లలో 100-120 పరుగులు చేయడం పెద్ద విషయం. అయితే, ఒక జట్టు 10 ఓవర్లలో 183 పరుగులు చేసింది. టీ20లోనే ఈ స్కోరు చాలా పెద్దది. 10 ఓవర్లలోనే ఇంత పెద్ద స్కోరు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. టీమ్ అజ్మాన్ ఈ స్కోర్ చేసింది. ఉస్మాన్ ఖాన్ ఇందులో జట్టు తరవున ముఖ్యమైన పాత్ర పోషించాడు. బౌలర్లు చూస్తూ ఉండిపోయేలా ఈ బ్యాట్స్మెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఎమిరేట్స్ బ్లూస్పై అజ్మాన్ స్కోర్ చేసి 110 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో ఉస్మాన్ తుఫాను బ్యాటింగ్ చేశాడు. కానీ, ఈ తుఫాను బ్యాట్స్మెన్ సెంచరీని కోల్పోయాడు. ఈ మ్యాచ్లో ఉస్మాన్తో పాటు అతని జట్టుకు చెందిన సాగర్ కళ్యాణ్ కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. వీరిద్దరి ఇన్నింగ్స్తో ఈ జట్టు భారీ స్కోరు చేయడంలో సఫలమైంది. ఈ భారీ స్కోరు ముందు ఎమిరేట్స్ బ్లూస్ జట్టు తొమ్మిది వికెట్లు కోల్పోయి 73 పరుగులు మాత్రమే చేయగలిగింది.

12 బంతుల్లో 12 బౌండరీలు..

ఉస్మాన్ సాగర్తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు వచ్చాడు. రాగానే, తన తుఫాను సృష్టించడం మొదలుపెట్టాడు. తొలి 12 బంతుల్లో ఉస్మాన్ 12 బౌండరీలు బాదాడు. ఏడు బంతుల్లో ఫోర్లు కొట్టి శుభారంభం చేశాడు. ఆపై సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత ఫోర్ కొట్టి సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత రెండు బంతుల్లో మరో ఫోర్, మరో సిక్స్ కొట్టాడు. అతను 13వ, 14వ బంతులను ఖాళీగా బౌలింగ్ చేశాడు. తరువాతి రెండు బంతుల్లో రెండు సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్లో ఉస్మాన్ మొత్తం 27 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు కాకుండా ఎనిమిది సిక్సర్లు బాదాడు. ముల్తాన్ సుల్తాన్స్ జట్టు అతని ఇన్నింగ్స్ను చూసి చాలా సంతోషిస్తుంది. ఎందుకంటే అతను పాకిస్తాన్ సూపర్ లీగ్ తదుపరి సీజన్లో ఈ జట్టుతో ఆడటం కనిపిస్తుంది. కాగా, సాగర్ 23 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో 50 పరుగులు చేశాడు.

ఎమిరేట్స్ బ్యాట్స్మెన్ అవుట్..

అయితే, ఈ మ్యాచ్లో ఎమిరేట్స్ బ్యాట్స్మెన్ ప్రత్యేకత ఏమీ చూపించలేకపోయారు. జట్టులోని ముగ్గురు బ్యాట్స్మెన్ మాత్రమే రెండంకెల స్కోరును చేరుకోగలిగారు. మహ్మద్ షాజాద్ 22 బంతుల్లో 25 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. ముదిద్ అగర్వాల్ 12 పరుగులు, హర్షిత్ సేథ్ 13 పరుగులు చేశారు. అజ్మాన్ బౌలింగ్లో ఉస్మాన్ మూడు వికెట్లు పడగొట్టాడు. మరూఫ్ భాబే కూడా మూడు వికెట్లు తీశాడు. షెహ్రజ్ అహ్మద్ రెండు వికెట్లు తీశాడు

# 3 పరుగుల తేడాతో భారత్ ఓటమి.. రిచాఘోష్ పోరాటం వృథా

ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో టీమ్ ఇండియా అమ్మాయిలు చివరి వరకు పోరాడి ఓడిపోయారు. దీంతో మూడు వన్డేల సిరీస్ ను, మరో మ్యాచ్ ఉండగానే 2-0 తేడాతో ఆసీస్ కైవసం చేసుకుంది.

ముంబై వాంఖేడి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. 259 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కి దిగిన భారత్ 8 వికెట్ల నష్టానికి 255 పరుగులు మాత్రమే చేయగలిగింది. విజయానికి అవసరమైన మూడు పరుగులను చేయలేక చతికిలపడింది. వన్ డౌన్ బ్యాటర్, వికెట్ కీపర్ రిచా ఘోష్ చేసిన 96 పరుగులు వృథా అయిపోయాయి.మొదట టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ తీసుకుంది. ఓపెనర్ పోబ్ లీచ్ ఫీల్డ్ (63), ఎలిస్ పెర్రీ (50) అర్ధశతకాలతో మెరిశారు. మెక్ గ్రాత్ (24), జార్జియా వేర్ హామ్ (22), సదర్లాండ్ (23) స్కోర్ బోర్డుని పెంచే ప్రయత్నం చేసి అవుట్ అయ్యారు. చివర్లో అలానా కింగ్ దూకుడుగా ఆడి 28 పరుగులు చేసింది. మొత్తమ్మీద ఆస్ట్రేలియా 8 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. భారత బౌలర్లలో స్పిన్నర్ దీప్తి శర్మ 5 వికెట్లు తీసింది. శ్రేయాంక పాటిల్, స్నేహ్ రాణా, పూజా వస్త్రాకర్ తలా ఒక వికెట్టు పడగొట్టారు.259 పరుగుల లక్ష్యసాధనలో టీమ్ ఇండియా అమ్మాయిలు తడబడుతూనే మొదలుపెట్టారు. ఓపెనర్ యాస్తికా భాటియా 14 పరుగులు చేసి అవుట్ అయ్యింది. మరో ఓపెనర్ స్మ్రతి మంధాన 36 పరుగులు చేసి ఫర్వాలేదనిపించింది. అయితే ఫస్ట్ డౌన్ లో వచ్చిన వికెట్ కీపర్ రిచా ఘోష్ చివరి వరకు పోరాడింది. 13 ఫోర్ల సాయంతో 96 పరుగులు చేసి విజయంపై ఆశలు పెంచింది. తను ఉన్నంత వరకు గెలువు భారత్ వైపే మొగ్గు చూపింది. తను 43.5 ఓవర్ లో 218 స్కోరు వద్ద 5 వ వికెట్టుగా వెనుతిరిగింది. అప్పటికి విజయానికి 41 పరుగుల దూరంలో భారత్ ఉంది. కానీ 39 పరుగులు మాత్రమే తర్వాత వాళ్లు చేయగలిగారు. విజయానికి మూడు పరుగుల దూరంలో ఆగిపోయారు.జెమీమా రోడ్రగ్స్ (44) రాణించింది. తర్వాత యాస్తికా భాటియా (14), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (5) నిరాశపరిచారు. చివరికి దీప్తి శర్మ (24), శ్రేయంక పాటిల్ (5) నాటౌట్ గా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా వేర్ హామ్ 2, అనాబెల్ 3, గార్డ్ నర్, కిమ్, అలానా కింగ్ తలా ఒకొక్క వికెట్టు తీశారు. ఆఖరిదైన నామమాత్రపు మ్యాచ్ జనవరి 2న జరగనుంది.



### కేప్ టౌన్ టెస్టుకు ముందు

# రోహిత్ సేనకు టెన్షన్..



దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత క్రికెట్ జట్టు ఇప్పుడు రెండో టెస్టు మ్యాచ్కు సిద్ధమైంది. రెండో టెస్టు జనవరి 3 నుంచి కేప్టౌన్లోని న్యూలాండ్స్లో ప్రారంభం కానుంది. అయితే, ఈ మ్యాచ్ ప్రారంభం కాకముందే టీమిండియాలో ఆందోళన మొదలైంది. ఇద్దరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లను ఎదుర్కోవడం రోహిత్ సేనకు పెద్ద సవాల్. కేప్ టౌన్ టెస్టులో భారత్కు ప్రమాదకరంగా మారే ఇద్దరు ఆటగాళ్లు కగిసో రబడ, మార్కో జాన్సన్. ఈ ఇద్దరు ఆటగాళ్ల ట్రాక్ రికార్డ్ ఇక్కడ బాగుండడమే ఇందుకు కారణం.కేప్టౌన్లో భారత్పై రబడ, జాన్సన్లు అద్భుతంగా ఆకట్టుకున్నారు. అంతేకాదు భారత జట్టులో ఈ ఇద్దరు ఆటగాళ్ల ఆధిపత్యం ప్రస్తుత సిరీస్ తొలి టెస్టులోనూ కనిపించింది. భారత్తో జరిగిన సెంచూరియన్ టెస్టులో రబడా రెండు ఇన్నింగ్స్లలో కలిపి మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సన్ 4 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు బ్యాట్తో కూడా జాన్సన్ చక్కటి సహకారం అందించాడు.కగిసో రబడా గతంలో కేప్టౌన్లో భారత్తో 2 టెస్టులు ఆడాడు. అందులో అతను 16.75 సగటుతో 12 వికెట్లు పడగొట్టాడు. రబడా 2018లో భారత్తో తన తొలి టెస్టు ఆడాడు. అందులో అతను 5 వికెట్లు తీశాడు. 2022లో రెండో టెస్టులో 7 వికెట్లు తీశాడు. ఈసారి న్యూలాండ్స్లో రబడా మూడోసారి టీమ్ఇండియాకు ప్రాణాంతకంగా మారవచ్చు. అలాగే ప్రస్తుత సిరీస్లో తొలి టెస్టులో అతడు బౌలింగ్ చేసిన తీరు చూసిన తర్వాత కేప్టౌన్లో ప్రమాదకరంగా మారడం ఖాయం.రబడాతో పాటు, న్యూలాండ్స్లో భారత్ను మార్కో జాన్సన్ కూడా భయపెట్టాడు. ఇక్కడ భారత్తో జరిగిన చివరి టెస్టులో అతని తుఫాన్ ప్రదర్శనే దీనికి పెద్ద కారణం. 2022లో కేప్ టౌన్ టెస్టులో భారత్పై రబడా 7 వికెట్లు పడగొట్టగా, జాన్సన్ కేవలం 13 సగటుతో 7 వికెట్లు తీశాడు.

### పంత్ యాక్సిడెంట్ వార్త తెలిశాక కొన్ని క్షణాలపాటు

# భయం వెంటాడింది



భారత క్రికెట్ జట్టు సభ్యుడు, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ గతేడాది డిసెంబర్ 30న ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. తల్లిని సర్ ప్రైజ్ చేయాలని ఒంటరిగా కారులో బయలుదేరిన పంత్.. డెహ్రాడూన్ దగ్గర్లో ప్రమాదానికి గురయ్యాడు. ఆయన నడుపుతున్న కారు హైవేపై బోల్తా కొట్టింది. తీవ్ర గాయాలపాలైన పంత్ ను మిగతా వాహనదారులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి తన అనుభవాన్ని మరో క్రికెటర్ అక్షర్ పటేల్ తాజాగా ఓ వీడియోలో పంచుకున్నాడు. ఆ రోజు తెల్లవారుజామున ఈ ప్రమాదం జరగగా ఉదయం 7 గంటలకు తన సోదరి ప్రతిమ ఫోన్ తో నిద్ర లేచానని అక్షర్ పటేల్ చెప్పాడు.పంత్ తో చివరిసారిగా ఎప్పుడు మాట్లాడావని ప్రతిమ దీదీ అడిగితే నిన్న మాట్లాడాలని ప్రయత్నించా కానీ కుదరలేదని చెప్పాను. వెంటనే పంత్ అమ్మగారి ఫోన్ నెంబర్ ఉంటే పంపించు అనడంతో ఎందుకని అడిగా. పంత్ కు యాక్సిడెంట్ అయిందని ప్రతిమ దీదీ చెప్పడంతో షాక్ కు గురయ్యా. ఒక్కసారిగా భయం ఆవరించింది. పంత్కు ఏదో జరిగిపోయిందని భావించా అని అక్షర్ పటేల్ భావోద్వేగానికి గురయ్యాడు.

### క్రికెట్ ఆస్వాదిస్తున్న

# రియల్ మాడ్రిడ్ ప్లేయర్ జూడ్ బెలింగ్‌హామ్..



రియల్ మాడ్రిడ్ స్టార్ ఆటగాడు, ఇంగ్లండ్ మిడిల్ఫీల్డర్ జూడ్ బెలింగ్హామ్ క్రికెట్ ఆడుతున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఈ సమ్మర్లో జర్మన్ క్లబ్ బోరుస్సియా డార్ట్మండ్ నుంచి స్పానిష్ రాజధానికి మారినప్పటి నుంచి జీవితాన్ని ఆస్వాదిస్తున్న జూడ్ 21 మ్యాచుల్లో 17 స్ట్రైక్లు సాధించి శక్తిమంతమైన గోల్ స్కోరర్గా ఎదిగాడు. ప్రస్తుతం 13 గోల్స్తో స్పెయిన్కు చెందిన లాలిగాలో టాప్ స్కోరర్గా ఉన్నాడు. పునరాగమనం సమయంలో చిరకాల ప్రత్యర్థి బార్సిలోనాపై అద్భుత విజయాన్ని అందించిపెట్టాడు.

స్పెయిన్లో వింటర్ సీజన్ నుంచి బ్రేక్ కోసం కుటుంబంతో ఇంగ్లండ్ చేరుకున్న ఈ రియల్ మాడ్రిడ్ ప్లేయర్ జనవరి 3న జరగనున్న తదుపరి మ్యాచ్కు సిద్ధమవుతున్నాడు. 20 ఏళ్ల జూడ్ తాజాగా క్రికెట్ ఆడుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాకెక్కి వైరల్ అయింది. బ్యాటింగ్లో స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. ఇదే వీడియోను తన ఇన్స్టా వీడియోలో షేర్ చేశాడు. కాగా, ఈ నెల మొదట్లో గోల్డెన్ బాయ్ అవార్డు అందుకున్న జూడ్ ఆ ఘనత సాధించిన తొలి రియల్ మాడ్రిడ్ ఆటగాడిగా రికార్డులకెక్కాడు.

# పొంగల్ వార్ షురూ

## జనవరి 14న 'నా సామిరంగ'



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెన్ తో ఆసక్తిని రేకెత్తించింది. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, ఫస్ట్ సింగిల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి సీజన్లో విడుదలకు సన్నాహాలు చేసిన మేకర్స్, జనవరి 14న సినిమాని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సినిమా టైటిల్ సాంగ్-నా సామి రంగ లిరికల్ వీడియో విడుదల చేశారు. ఆస్కార్ అవార్డ్ విజేతల ద్వయం- ఎంఎం కీరవాణి క్యాచీ ట్రాక్, చంద్రబోస్ మాస్ లిరిక్స్తో ఈ పాట మెస్మరైజ్ చేసింది. మా జోలికొస్తే.. మాకడ్డు వస్తే.. మామూలుగా వుండదు.. నా సామిరంగ.. ఈ గీత తొక్కితే.. మా సేత సిక్కితే.. మాములుగా వుండదు.. నా సామిరంగ అనే పదాలు కథానాయకుడి పాత్రని తెలియజేస్తూ మాస్ ని ఆకట్టుకునేలా వున్నాయి. ఈ పాటని కాల భైరవ రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జీతో ఆలపించారు. ప్రధాన తారాగణం తో పాటు 300 మంది డ్యాన్సర్స్ తో లావిష్గా చిత్రీకరించిన పాటకు దినేష్ మాస్టర్ అందించిన కొరియోగ్రాఫర్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. నాగార్జున తన మాస్ స్వాగ్ తో కట్టిపడేశారు. నాగార్జున, అల్లరి నరేష్ లుంగీలో మాస్ అవతారాల్లో ఆకట్టుకుంటే, రాజ్ తరుణ్ ఫార్మల్స్ లో కనిపించారు. నాగార్జునతో కలిసి అల్లరి నరేష్, రాజ్ తరుణ్ డ్యాన్స్ చేయడం కన్నుల పండగలా వుంది. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్ ,యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ అని ప్రోమోలు ప్రామిస్ చేస్తున్నయి.






సంక్రాంతి వచ్చింది అంటే సినిమాల పండుగ షురూ అయినట్టే. కొత్త ఏడాది మొదటి పండుగ అదే టైం లో అభిమాన హీరో సినిమా రిలీజైతే చూడాలని ఫ్యాన్స్ ఉత్సాహ పడుతుంటారు. సంక్రాంతికి స్టార్ సినిమాల మధ్య పోటీ తెలిసిందే. ఈ సంక్రాంతికి మహేష్, వెంకటేష్, నాగార్జున లతో పాటుగా రవితేజ, తేజ సజ్జ సినిమాలు వస్తున్నాయి. నిన్నటిదాకా డౌట్ అనుకున్న నాగార్జున నా సామిరంగ సినిమా కూడా జనవరి 14న రిలీజ్ లాక్ చేశారు.

ఇక అదే రోజు హనుమాన్ సినిమా కూడా వస్తుంది. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాలో తేజ సజ్జ హీరోగా నటించాడు. నిన్నటిదాకా డౌట్ అనుకున్న నాగార్జున నా సామిరంగ సినిమా కూడా జనవరి 14న రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాల మధ్య పొంగల్ ఫైట్ ఓ రేంజ్ లో ఉండబోతుంది. సంక్రాంతి సినిమాల్లో మొదటగా సూపర్ స్టార్ మహేష్ జనవరి 12న వస్తున్నాడు. త్రివిక్రం డైరెక్షన్ లో గుంటూరు కారం అంటూ వస్తున్న మహేష్ బాబు ఈ సినిమాతో మాస్ స్టామినా చూపించాలని చూస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలన్నీ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చాయి. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందించారు. సంక్రాంతికి మోస్ట్ ఎవైటెడ్ మూవీ లిస్ట్ లో మొదటి స్థానంలో ఉంది గుంటూరు కారం. ఇక అదే రోజు హనుమాన్ సినిమా కూడా వస్తుంది.

ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాలో తేజ సజ్జ హీరోగా నటించాడు. కంటెంట్ బేస్డ్ సినిమాగా వస్తున్న ఈ సినిమా అదే నమ్మకంతో పొంగల్ ఫైట్ కి స్టార్ తో ఢీ కొడుతుంది. జనవరి 13న విక్టరీ వెంకటేష్ సైంధవ్ కూడా వస్తుంది. వెంకటేష్ నుంచి చాలా కాలం తర్వాత వస్తున్న మాస్ సినిమాగా సైంధవ్ వస్తుంది. ఈ సినిమాలో వెంకటేష్ మాస్ స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ వస్తుంది. శైలేష్ కొలను ఈ సినిమాను డైరెక్ట్ చేశారు. జనవరి 13న మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ కూడా పొంగల్ వార్ లో దిగుతుంది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేసిన ఈ సినిమా కూడా కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో స్టార్ ఫైట్ కి రెడీ అయ్యింది. ఇక సంక్రాంతికి తను కూడా రెడీ అంటూ వస్తున్నాడు కింగ్ నాగార్జున. విజయ్ బిన్ని డైరెక్షన్ లో తెరకెక్కిన నా సామిరంగ సినిమా వస్తుంది. పక్కా సంక్రాంతి సినిమాగా నాగార్జున నుంచి వస్తున్న ఈ మాస్ ఎంటర్టైనర్ ప్రచార చిత్రాలతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. నాగార్జున ని కూడా ఇలాంటి మాస్ సినిమాలో చూసి చాలా రోజులు అవుతుంది. సో సంక్రాంతికి నా సామిరంగ మీద కూడా భారీ హైప్ వచ్చింది. ఈ సినిమాల మధ్య గట్టి పోటీ జరుగుతుండగా వీటిలో ఏ సినిమా విజయ పతాకాన్ని ఎగరవేస్తుంది అన్నది చూడాలి.

సంక్రాంతికి ఎలాగు హాలీడేస్ కాబట్టి ఎన్ని సినిమాలు వచ్చినా సరే థియేటర్స్ కళకళలాడతాయని చెప్పొచ్చు.

## జనవరి 3న కీలక షెడ్యూల్ పూర్తి



ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, ట్యాలెంటెడ్ డైరెక్టర్ సాగర్ చంద్ర, ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తున్న యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 10 కోసం కలిసి పని చేస్తున్నారు. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈహై బడ్జెట్ చిత్రం, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్, రిచ్ టెక్నికల్ స్టాండర్డ్స్తో కీలకమైన షూటింగ్ షెడ్యూల్లను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్ని విడుదల చేశారు. మేకర్స్ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. 10 టైటిల్, ఫస్ట్ లుక్ జనవరి 3వ తేదీన శ్రీనివాస్ బెల్లంకొండ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. బెల్లంకొండను పవర్ ఫుల్ క్యారెక్టర్లో ప్రెజెంట్ చేయడానికి సాగర్ కె చంద్ర పవర్ ఫుల్ స్క్రిప్ట్ రాసుకున్నారు. ఈ చిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తుండగా, ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, ముఖేష్ జ్ఞానేష్ డీవోపీగా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్గా, అవినాష్ కొల్లా, కిరణ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. విజయ్, వెంకట్ , రియల్ సతీష్ సినిమా యాక్షన్ పార్ట్ను పర్యవేక్షిస్తున్నారు.

## అమర్-ప్రేమ్ కోసం ఎదురుచూస్తున్న షీనా చోహన్



షీనా చోహన్ తన నూతన చిత్రం అమర్-ప్రేమ్ పూర్తి చేసి విజయవంతంగా 2023 ఏడాదికి గుడ్ బై చెప్పనున్నారు. ముక్కోణపు ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కించిన అమర్-ప్రేమ్ వచ్చే ఏడాది ప్రపంచ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడానికి సిద్ధంగా ఉంది. జాతీయ అవార్డు, ఫిలింఫేర్ అవార్డు అందుకున్న సువేందు రాజ్ ఘోష్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శించబడుతుంది. ఆ తరువాత థియేటర్లలో విడుదలకానుంది. ఈ మేరకు షీనా మాట్లాడుతూ.. ఈ చిత్రంలోని పాత్ర నా హృదయానికి దగ్గరైంది. జాతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శనలు త్వరలో ప్రారంభమవుతాయి, ఆ తర్వాత థియేట్రికల్ విడుదల కానుంది. ఇది ఒక భావోద్వేగ ప్రయాణం అని చెప్పుకొచ్చారు. షీనా చోహన్ త్వరలో టాలీవుడ్లోకి అడుగుపెట్టబోతోంది. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు జయరాజ్ దర్శకత్వం వహించిన మమ్ముట్టి ది ట్రైన్ అనే మలయాళ చిత్రం ద్వారా ఆమె తెరపైకి వచ్చారు. నెట్ఫ్లిక్స్లో యాంట్ స్టోరీతో పెద్ద విజయాన్ని అందుకున్నారు. మోస్తోఫా సర్వర్ ఫరూకీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దుబాయ్, షాంఘై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్లో ప్రదర్శించబడింది. ఉత్తమ నటిగా నామినేషన్ పొందింది. షీనా త్వరలో టారన్ లెక్మన్ హాలీవుడ్ చిత్రం నో మాడ్తో అందరినీ పలకరించబోతోన్నారు. ఒక నటిగా షీనా మంచి కథలను ఎంచుకుంటూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ఆన్ స్క్రీన్, ఆఫ్ స్క్రీన్లోనూ షీనా అభిమానుల్ని సంపాదించుకున్నారు. తన సినిమాలతో, తన పాత్రలతో అందరి మనసుల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. ఢిల్లీ థియేటర్ ఆర్ట్స్లో ఆమె ఎన్నో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు.

## ఇండోనేషియన్ ప్రాజెక్టులో విశ్వ కార్తికేయ



ప్రస్తుతం మన టాలీవుడ్ ఖ్యాతి ప్రపంచ దేశాల్లో రెపరెపలాడుతోంది. హాలీవుడ్ మేకర్లు సైతం టాలీవుడ్ గురించి మాట్లాడుకుంటున్నారు. మన హీరోలు, దర్శకుల పని తనం చూసి అంతా ఆశ్చర్యపోతున్నారు. ఇలాంటి తరుణంలో మన హీరో ఓ ఇండోనేషియన్ ప్రాజెక్టులో నటించబోతున్నారు. టాలీవుడ్లో చైల్డ్ ఆర్టిస్టా కెరీర్ ప్రారంభించి హీరోగా దూసుకుపోతోన్న విశ్వ కార్తికేయ, కలియుగం పట్టణంలో సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తున్న ఆయుషీ పటేల్ హీరో హీరోయిన్లు గా ఇండోనేషియన్ ప్రాజెక్టులో నటిస్తున్నారు. టాలీవుడ్లో దాదాపుగా 50కి పైగా చిత్రాల్లో బాలనటుడిగా విశ్వ కార్తికేయ నటించారు. బాలకృష్ణ, రాజశేఖర్, బాపు, రాజేంద్రప్రసాద్ ఇలా ఎంతో మంది సినిమాల్లో విశ్వ కనిపించాడు. రాజ శేఖర్ గోరింటాకు, రోహిత్ జానకి వెడ్స్ శ్రీరామ్, విష్ణు, శ్రీకాంత్ లేత మనసులు, మోహన్ బాబు శివ శంకర్, బాలయ్య బాబు అధినాయకుడు వంటి సినిమాల్లో విశ్వ నటించాడు. జై సేన, కళాపోషకులు, అల్లంత దూరాన వంటి సినిమాల్లో మంచి నటనను కనబరిచిన విశ్వ కార్తికేయ ప్రస్తుతం కలియుగం పట్టణంలో అంటూ ఓ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విశ్వ కార్తికేయకు జోడిగా ఆయుషి పటేల్ హీరోయిన్గా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉండగానే ఇండోనేషియన్ ప్రాజెక్టో వీరు ఇద్దరు ఆఫర్ పట్టేశారు.

## బబుల్గమ్‌కు క్రేజీ రెస్పాన్స్



ట్యాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయమైన చిత్రం 'బబుల్గమ్' ఘన విజయాన్ని అందుకుంది. మానస చౌదరి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మించింది. డిసెంబర్ 29న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన స్పందనతో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ పోస్ట్ రిలీజ్ సెలబ్రేషన్స్ ని గ్రాండ్ గా నిర్వహించింది. పోస్ట్ రిలీజ్ సెలబ్రేషన్స్ లో హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ.. బబుల్గమ్ చిత్రాన్ని అద్భుతంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇది ప్రేమ, ఆత్మ గౌరవానికి సంబధించిన కథ. ఇది ప్రతి ఒక్కరి జీవితంలో ఖచ్చితంగా జరిగుంటుంది. అందుకే ఈ చిత్రానికి అందరూ కనెక్ట్ అవుతున్నారు. రెస్పాన్స్ క్రేజీ గా వుంది. ఫైనల్ గా ఒక మాట.. మాకు కావాల్సింది మేము లాక్కున్నాం. నచ్చినట్లు మార్చుకున్నాం. ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు" తెలిపారు. దర్శకుడు రవికాంత్ పేరేపు మాట్లాడుతూ.. బబుల్గమ్ కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రేపటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలోని థియేటర్స్ టూర్ చేస్తున్నాం. ఇంత గొప్ప సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు" తెలిపారు.

## రాఘవ రెడ్డి చిత్రం నుంచి ఐటెమ్ సాంగ్ రిలీజ్



చదివిందేమో టెన్త్ రో.. అయిందేమో డాక్టర్ అంటూ అమ్మడు పాడే పాటకి కుర్రకారు అంతా మైమరచి పోతున్నారు. ఇంతకీ టెన్త్ క్లాస్ చదివి డాక్టర్ అయిన అమ్మాయెవరో తెలుసుకోవాలంటే మాత్రం రాఘవ రెడ్డి సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. శివ కంఠమ నేని హీరోగా రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం రాఘవ రెడ్డి. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో శంకర్ రావ్, వెంకటేశ్వర్ రావు, .రాంబాబు యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మించారు.రాఘవరెడ్డి మూవీ జనవరి 5న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ శనివారం రాఘువ రెడ్డి నుంచి చదివిందేమో టెన్త్ రో.. అయిందేమో డాక్టర్ అనే ఐటెమ్ సాంగ్ను విడుదల చేసింది. ఈ పాటకు సుధాకర్ మారియో సంగీతాన్ని అందించారు. సాగర్ నారాయణ్ సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ సింగర్ మంగ్లీ ఈ పాటను ఆలపించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్లో వస్తోన్న మూడో సినిమా ఇది. శివ కంఠమనేనిగారిని కొత్తగా ప్రెజెంట్ చేస్తున్నాం.

### గబ్బర్ సింగ్ ఇచ్చిన సక్సెస్‌పై
## శృతి హాసన్ నయా కామెంట్స్



మన టాలీవుడ్ సినిమా దగ్గర కం బ్యాక్ సినిమాల కోసం మాట్లాడుకున్నట్టయితే వాటిలో డెఫినెట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన సెన్సేషనల్ హిట్ చిత్రం గబ్బర్ సింగ్ ప్రస్తావన కూడా తప్పకుండా ఉంటుంది. బాక్సాఫీస్ దగ్గర పవన్ కళ్యాణ్ హిట్ అందుకుంటే ఎలా ఉంటుందో ఓ దశాబ్ద కాలం కితమే పవన్ చూపించాడు.

అలాగే ఆ సినిమా తోనే దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా టర్నింగ్ పాయింట్ రాగా వారితో పాటుగా హీరోయిన్ శృతి హాసన్ కి కూడా గబ్బర్ సింగ్ ఆమె కెరీర్ పరంగా చాలా ప్లస్ అయ్యింది. అయితే ఆ సినిమా ముందు వరకు కూడా శృతి హాసన్ పై కొన్ని కామెంట్స్ ఉన్న మాట వాస్తవం కానీ అవన్నీ గబ్బర్ సింగ్ సక్సెస్ తో బ్రేక్ అయ్యిపోయాయి.

మరి దీనిపై లేటెస్ట్ గా శృతి కామెంట్స్ వైరల్ గా మారాయి. గబ్బర్ సింగ్ సినిమా ఇచ్చిన సక్సెస్ నాకు టర్నింగ్ పాయింట్ మాత్రమే కాదు నా లైఫ్ నే మార్చేసింది అని తెలిపింది. అప్పటివరకు నేను ఎంత హార్డ్ వర్క్ చేసినప్పటికీ తనకి అంత గుర్తింపు ఉండేది కాదు కానీ గబ్బర్ సింగ్ తర్వాత నన్ను సినిమా అక్కున చేర్చుకుంది అని శృతి హాసన్ మళ్ళీ ఇన్నాళ్ల తర్వాత ఆ సెన్సేషనల్ సక్సెస్ పై మాట్లాడింది.

## 'డెవిల్' సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది

### హాలీవుడ్ నటి-ఎల్నాజ్ నోరౌజీ

ఇండియాలో వన్ ఆఫ్ ది బెస్ట్ వెబ్ సిరీస్ గా పిలవబడే సేక్రేడ్ గేమ్స్‌లో నటించి మంచి పేరు తెచ్చుకున్న నటి 'ఎల్నాజ్ నౌరౌజీ'. కాందహార్ చిత్రంతో హాలీవుడ్లో తెరగేంట్రం చేసి, పాపులర్ గెరార్డ్ బట్లర్తో స్క్రీన్ను పంచుకుంది. తాజాగా , నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన 'డెవిల్' చిత్రంలో ఈ ముద్దుగుమ్మ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, సెక్సీ లుక్స్ తో ప్రత్యేక పాటలో నర్తించి అందరిని కవ్వించింది. ప్రస్తుతం ఈ సాంగ్ తెగ వైరల్ అవుతోంది. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయిన డెవిల్ సూపర్ హిట్ టాక్ తో బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ 'ఎల్నాజ్ నౌరౌజీ' పత్రికల వారికి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు..

ఇరాన్లో పుట్టి, జర్మనీలో పెరిగిన మీరు.. ఇండియన్ సినిమాకి ఎలా వచ్చారు?- నేను చిన్నప్పటి నుంచి హాలీవుడ్, బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగాను. సో.. బాలీవూడ్ లో యాక్ట్ చేయాలనీ నా కల . ప్రపంచంలో ఎక్కడ లేని ప్రత్యేకత భారత్ కి ఉంది. ఇక్కడ అన్ని కళలని ప్రోత్సహిస్తారు. నాకు బాగా నచ్చింది. అందుకే ఇక్కడ యాక్ట్ చేయాలనుకున్నాను. దాదాపు మీరు భారతదేశాన్ని మీ స్వస్థలంగా మార్చుకున్నట్టున్నారు?నిజమే. ఇప్పుడు నాకు భారతదేశం నా సొంత ఇల్లు లాంటిది. ఇప్పటికే ఇండియాలో 8 సంవత్సరాలుగా వుంటున్నాను.. ఆల్ రెడీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి ఐదు సంవత్సరాలు గడిచాయి.

మీకు బాలీవుడ్లో పనిచేసిన అనుభవం ఉంది. తెలుగు సినిమాలో పనిచేసిన అనుభవం ఎలా ఉంది?'డెవిల్', సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో ఓ పాట ద్వారా స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చాను. మంచి రెస్పాన్స్ వచ్చింది. సౌత్ లో ప్రజలు చాలా పోలైట్ గా, కుటుంబ సాంప్రదాయాలకు విలువలు ఇస్తారు. ముఖ్యంగా, తెలుగు ప్రజలు అంటే నాకు చాలా ఇష్టం. తెలుగు సినిమాలో నటించడం నాకు చాలా గర్వంగా ఉంది. అవకాశాలు వస్తే తెలుగులో అందరి హీరోలతో తప్పకుండా చేస్తాను. డెవిల్లో నటించడం ఎలా అనిపించింది? ఈ చిత్రంలో ఛాన్స్ ఎలా వచ్చింది? - ఇంతకముందు తెలుగులో ఏ సినిమా చేసిన ఎక్స్పీరియన్స్ లేదు. 'డెవిల్' లో సాంగ్ చేయడానికి చాలా హోమ్ వర్క్ చేశాను, కొన్ని విషయాలు తెలియకపోతే తెలుసుకొని చేశాను. నాకు, ఈ సినిమాలో నా నృత్యాన్ని చూసి తీసుకున్నారు. నాకు పెద్దగా బ్యానర్స్ గురించి తెలియదు. దక్షిణాదిలో అభిషేక్ పిక్చర్స్ ప్రొడక్షన్లో పని చేయటం, వాళ్ళ ద్వారా ఇంట్రడ్యూస్ అవ్వడం చాలా హ్యాపీగా భావిస్తున్నాను. 'డెవిల్' బ్రిటిష్ ఇండియా నేపథ్యంలో సాగే పీరియాడికల్ ఫిల్మ్. ఇలాంటి ఫిల్మ్ లో పాత్రలు అరుదుగా వస్తుంటాయి? మీకు ఈ సినిమా ఎంత ప్రత్యేకం?పిరియాడికల్ ఫిల్మ్ తీయడం చాలా కష్టం. పైగా.. చాలా బడ్జెట్ తో కూడినది. క్యారెక్టర్ చేసేటప్పుడు కథని అర్థం చేసుకోవాలి. దానికి తగ్గట్టు కాస్ట్యూమ్స్ ధరించాలి. అప్పుడే, తెర మీద అద్భుతంగా వస్తుంది. ఈ సినిమాలో నా లుక్ చాలా స్పెషల్.



హెయిర్, రెడ్ లిప్స్ జాజ్ టైప్ మ్యూజిక్, నేను ఇంతక ముందు అలా ఎప్పుడు కనిపించలేదు కూడా.. స్పెషల్ గా నాకు ఈ సినిమా ప్రత్యేకమనే చెప్పాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.